నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 31 డిసెంబర్ 2023 | www.navatelangana.com

ఎమ్మెల్సీ కుటుంబాన్ని పరామర్శించిన శాసనమండలి చైర్మన్

నవతెలంగాణ హవేలీ ఘనపూర్



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తండ్రి సోదరుడు శేరి రాం రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. శనివారం మండల పరిధిలోని కూచన్‌పల్లి గ్రామంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి కుటుంబ సభ్యులను తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పరామర్శించారు. రాంరెడ్డి సతీమణి భారతమ్మ, కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి లను ఓదార్చారు. రాంరెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించారు. సర్పంచ్ దేవగౌడ్, సర్పంచులు యామిరెడ్డి,సరిత సాయగౌడ్, బీఆరెస్ నాయకుడు జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అమరుని కుటుంబం అర్జీ

- ఐదు గ్యారెంటీల కోసం దరఖాస్తు
- గుమ్మడిదలలో తొలి అమరుని కుటుంబం దరఖాస్తు

నవతెలంగాణ - గుమ్మడిదల



తెలంగాణ ఉద్యమంలో ఆకుల సాయికుమార్ ఆత్మార్పణ చేశాడు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుడి కుటుంబం న్యాయం చేయాలంటూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకాల అమలులో భాగంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో శనివారం గుమ్మడిదలలో దరఖాస్తు చేశారు. తమకు న్యాయం దక్కాలని కోరారు. అమరుడైన సాయికుమార్ తండ్రి ఆకుల జయరాములు శనివారం ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తు సమర్పించారు.

ఏడాదంతా పొలిటికల్ వార్









2023 ఇయర్ రౌండప్

- పాలక పార్టీల్లో పిరాయింపులు...జంపింగ్స్
- అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఏడు...కాంగ్రెస్ మూడు చోట్ల గెలుపు
- జిల్లాకు వరించిన వైద్య, ఆరోగ్య శాఖ...మంత్రిగా దామోదర రాజనర్సింహ
- అధికారం కోల్పోయిన బీఆర్ఎస్...విపక్షంగా గులాబీ పార్టీ
- ఎన్నికల బరిలో నిలిచిన బీజేపీ, సీపీఐఎం, బీఎస్పీలు
- ఓడిన ఆరుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు..
- తొలిసారి అసెంబ్లీకి ఎన్నికైన ఇద్దరు





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

2023 సంవత్సరం రాజకీయ పరిణామాల్ని క్షుణంగా పరిశీలిస్తే... ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏడాదంతా పొలిటికల్ వార్ నడిచింది. పాలక పార్టీల్లో పిరాయింపులు, జంపింగ్స్ పర్వం కొనసాగింది. అసెంబ్లీ ఎన్నికల్లో నువ్వా నేనా అన్నట్లుగా రసవత్తరంగా సాగాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐఎం, బీఎస్పీలు ఎన్నికల్లో పోటీ చేశాయి. రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులొచ్చాయి. పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం పడిపోగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఉమ్మడి మెదక్ జిల్లా ఎన్నికల ఫలితాలు మాత్రం అందుకు భిన్నంగా వచ్చాయి. పది స్థానాలకు గాను బీఆర్ఎస్ ఏడు చోట్ల విజయం సాధించగా కాంగ్రెస్ మూడు స్థానాలకే పరిమితమైంది. బీజేపీ, బీఎస్పీలు ఒక్క సీటు కూడా గెల్వలేకపోయింది. బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఓటమి పాలయ్యారు. బీజేపీ ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే కూడా ఓటమిని చవిచూశారు. కాంగ్రెస్ నుంచి ఇద్దరు తొలిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ ప్రాంతానికి చెందిన దామదర రాజనర్సింహకు మంత్రివర్గంలో చోటు లభించింది. వైద్య, ఆరోగ్య శాఖ కూడా గతం మాదిరే ఉమ్మడి మెదక్‌జిల్లాకే దక్కింది. ఎన్నికల సమరానికి ముందు ఏడాదంతా ప్రజా పోరాటాలు కొనసాగాయి. కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశారు. అనేక పారిశ్రామిక వాడల్లో హక్కుల కోసం కార్మికవర్గం పోరాడింది. తమ కోసం పోరాడే కార్మిక సంఘాన్ని గుర్తింపు ఎన్నికల్లో గెలిపించుకున్నారు.

మారిన పొలిటికల్ సీన్స్

ఉమ్మడి మెదక్ జిల్లాలో పొలిటికల్ సీన్స్ మారాయి. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ గాలి వీచింది. వార్డు మెంబర్ నుంచి ఎంపీ వరకు అన్ని స్థానాల్ని బీఆర్ఎస్ వాళ్లే ఉండేది. కాంగ్రెస్ నాయకత్వమంతా గులాబీ పార్టీలో చేరయడంతో ఆ పార్టీ బలహీన పడింది. సంగారెడ్డిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఉన్నప్పటికీ ఆయన పెద్దగా పట్టించుకోకపో వడంతో బీఆర్ఎస్‌దే పై చేయిగా సాగింది. ఉన్నట్లుండి ఎన్నికలు సమీపించడంతో పార్టీ పిరాయింపుల జోరందు కుంది. టికెట్ల కోసం కొందరు తమ వ్యతిరేకులకు టికెట్లు ఇచ్చారనే అభిప్రాయంతో ఇంకొందరు అటు నుంచి ఇటుగా ఇటు నుంచి అటుగా మారిపోయారు. మెదక్ జిల్లాలో మెదక్ ఎమ్మెల్యే టికెట్ తన కొడుకు రోహిత్‌కు ఇవ్వాలని శించిన మైనంపల్లి హన్మంతరావు నిరాశ ఎదురయ్యేసరికి ఎదురుదాడికి దిగారు. పార్టీ వీడి తండ్రీకొడుకులు కాంగ్రెస్‌లో చేరి పోటీ చేశారు. పటాన్‌చెరు టికెట్ ఆశించిన నీలం మధు ముదిరాజ్ కూడా టికెట్ రాకపోయే సరికి కాంగ్రెస్‌లో చేరారు. అక్కడ కూడా టికెట్ రాలేదు. దీంతో ఆయన బీఎస్పీలో చేరి పోటీ చేశారు. పులిమామిడి రాజు కూడా బీఆర్ఎస్‌లో టికెట్ రాదని తెలిసి బీజేపీలో చేరి పోటీ చేశారు. మధు, మైనంపల్లి కుటుంబం తప్ప బీఆర్ఎస్ వీడిన వాళ్లు ఎక్కువగా లేరు. కానీ..! కాంగ్రెస్, బీజేపీ నుంచి మాత్రం చాలా మంది బీఆర్ఎస్‌లో చేరిపోయారు. నర్సాపూర్ టికెట్ ఆశించిన గాలి అనిల్‌కుమార్, మెదక్ టికెట్ ఆశించిన గంటా తిరుపతిరెడ్డి, మేడం బాలకృష్ణ, జహీరాబాద్ టికెట్ ఆశించిన నరోత్తం, దుబ్బాక టికెట్ ఆశించిన కత్తికార్తిక వంటి వాళ్లు బీఆర్ఎస్‌లో చేరిపోయారు. అలాగే బీజేపీ నుంచి సంగారెడ్డి టికెట్ ఆశించిన రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, శివరాజ్ పాటిల్, పటాన్‌చెరు టికెట్ ఆశించిన శ్రీకాంత్ గౌడ్, అందోల్ అభ్యర్థి బాబుమోహన్ కొడుకు వంటి వారంతా కూడా బీఆర్ఎస్‌లో చేరారు. ఎన్నికల వేళ అటున్న నాయకులు... ఇటు ఇటున్న నాయకులు అటు వెళ్లేసరికి పొలిటికల్ సీన్స్‌లో పెను మార్పులు చవిచూశాయి.

2023లో అసెంబ్లీ ఎన్నికలు ఓ మైలురాయి

2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓ మైలురాయిగా నిలిచిపోనున్నాయి. తెలంగాణ సిద్ధించిన తర్వాత జరిగిన మూడో ఎన్నికల్లో ఫలితాలు ఉల్టా పల్టా అయ్యింది. తిరుగులేదని అనుకున్న బీఆర్ఎస్ తిరిగి తన శక్తిని నిలుపుకునే ప్రయత్నం చేసింది. రాష్ట్రమంతటా గాలి వీచినా ఉమ్మడి మెదక్ జిల్లాలో మాత్రం కాంగ్రెస్‌కు చేదు అనుభవాలే ఎదురయ్యాయి. బీఆర్ఎస్ పది స్థానాలకు గాను ఏడు చోట్ల విజయం సాధించి పెద్దపార్టీగా నిలిచింది.ద పది స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ కేవలం మూడు చోట్ల మాత్రమే గెలుపొందింది. పైగా సంగారెడ్డి సిట్టింగ్ స్థానాన్ని కాంగ్రెస్ కోల్పోయింది. సిద్దిపేట జిల్లాలో నాలుగు అసెంబ్లీ స్థానాలుండగా అన్నిట్లోనూ బీఆర్ఎస్ గెలుచుకుంది. అందులో మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు సీనియర్ మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు, ఎంపీగా పనిచేసిన కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. మెదక్‌లో రెండు స్థానాలకు గాను నర్సాపూర్‌లో బీఆర్ఎస్ తన స్థానాన్ని నిలుపుకోగా మెదక్‌లో మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యే ఓటమిపాలయ్యారు. అక్కడ మైనంపల్లి రోహిత్‌రావు గెలిచారు. సంగారెడ్డి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో మూడు చోట్ల బీఆర్ఎస్, రెండు చోట్ల కాంగ్రెస్‌గెలిచాయి. పటాన్‌చెరు, జహీరాబాద్‌లో సిట్టింగ్ స్థానాల్ని బీఆర్ఎస్ నిలుపుకోవడమే కాకుండా సంగారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిట్టింగ్ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డిని బీఆర్ఎస్ ఓడించింది. అందోల్, నారాయణఖేడ్‌లో కాంగ్రెస్ విజయం సాధించిందింది.

మంత్రి వర్గంలో దామోదర రాజనర్సింహ

రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి దామోదర రాజనర్సింహకు మంత్రివర్గంలో చోటు లభించింది. సీనియర్ నాయకుడుగా ఉన్న దామోదర రాజనర్సింహ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే డిప్యూటీ సీఎంగా పనిచేశారు. సీనియర్ కావడంతో ఆయన్ను మంత్రి వర్గంలోకి తీసుకోవడమే కాకుండా గతం మాదిరే ఈ జిల్లాకే వైద్య ఆరోగ్య శాఖను కూడా కేటాయించారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ముగ్గురు ఎమ్మెల్యేల్లో సంజీవరెడ్డి, మైనంపల్లి రోహిత్‌రావు ఇద్దరు కూడా తొలిసారి అసెంబ్లీకి ఎన్నియ్యారు. దీంతో సీనియర్‌గా ఉన్న రాజనర్సింహకే మంత్రి వర్గంలో చోటు లభించింది. కాంగ్రెస్‌లో సంగారెడ్డి నుంచి జగ్గారెడ్డి, జహీరాబాద్ నుంచి చంద్రశేఖర్ ఇద్దరు గెలిచినా మంత్రివర్గంలో స్థానం దక్కేది. ఆ ఇద్దరు కూడా ఓటమిపాలవ్వడంతో ప్రభుత్వంలో కీలకం కాలేకపోయారు.

చతికిల పడిన బీజేపీ

ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీ బలమైన పార్టీగా చెబుకుంది. ఆ పార్టీ నుంచి అన్ని స్థానాల్లోనూ పోటీ చేశారు. గజ్వేల్‌లో ఈటెల రాజేందర్, దుబ్బాకలో రఘునందన్‌రావు ఇద్దరు కూడా ఓటమిపాలయ్యారు. వీరిద్దరూ సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఉప ఎన్నికల్లో గెలిచిన వీళ్ల సాధారణ ఎన్నికల్లో మాత్రం తమ సత్తా చాటలేకపోయారు. మిగతా ఎనిమిది నియోజకవర్గాల్లోనూ చెప్పుకోదగ్గ ఓటు బ్యాంకు కూడా రాబట్టలేకపోయాయి. పటాన్‌చెరులో బీఎస్పీ అభ్యర్థి నీలం మధు కంటే కూడా బీజేపీ అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్‌కు ఓట్లు వచ్చాయి. ఆ పార్టీలో సీనియర్లకు కాకుండా అప్పటికప్పుడు పార్టీలో చేరిన నాయకులకు టికెట్లు ఇవ్వడంతో పార్టీ కార్యాలయాలపైనే దాడులు చేసుకున్నారు. సంగారెడ్డి, జహీరాబాద్, నర్సాపూర్, మెదక్, పటాన్‌చెరు స్థానాల్లో ఇతర పార్టీల నుంచి పిరాయించి వచ్చిన వాళ్లకు టికెట్లు ఇవ్వడంతో పార్టీ కోసం పనిచేసిన నాయకులంతా తిరగబడడంతో బీజేపీ ఎన్నికల్లో ఆశించిన ఫలితాల్ని సాధించలేకపోయింది.

ప్రజా పోరాటాల్లో ఎర్రజెండా

ఏడాదంతా పోరాటాల సంవత్సరంగా చెప్పాలి. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిన ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు, కూలీల పక్షాన సీపీఐఎం అనేక పోరాటాలు నడిపింది. అంగన్వాడీ, ఆశాలు, పంచాయతీ, మున్సిపల్ కార్మికులు, మిషన్ భగీరథ, వీఓఎలు, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరా క్రాంతి పథం, ఉపాధి హామీ వంటి రంగాల్లో కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. వీరందర్నీ సీపీఐఎం, దాని అనుబంధ సంఘాలు కదిలించి పోరాటాలు నడిపాయి. రైతాంగం కోసం మద్దతు ధరల పోరాడారు. ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం, ప్రాజెక్టుల కింద భూముల కోల్పోయిన రైతుల పక్షాన పోరాటాలు నడిపారు. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో ప్రజా ఆందోళనలు కొనసాగాయి. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికుల హక్కుల పరిరక్షణ, వేతనాల పెంపుదల, పర్మినెంట్ వంటి అంశాలపై కేంద్రీకరించి పనిచేసింది సీపీఐఎం. అనేక కంపెనీల్లో ఆ పార్టీ నాయకులే కంపెనీ గుర్తింపు ఎన్నికల్లో విజయం సాధించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థిగా జొన్నలగడ్డ మల్లిఖార్జున్ పోటీ చేశారు. విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి పటాన్‌చెరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సంబంధించిన అంశాలను ఎన్నికల ఎజెండాగా సీపీఐఎం తీసుకెళ్లింది. సీపీఐఎం లేవనెత్తిన సమస్యల గురించి పాలక, విపక్ష పార్టీలు సైతం ప్రస్తావించాల్సి వచ్చింది.

క్రీడాకారులకు సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా మాస్టర్ అథ్లెటిక్స్ పదవ రాష్ట్ర స్థాయి పోటీలు ప్రారంభం

నవతెలంగాణ - పటాన్ చెరు

క్రీడాకారుల అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పాటును అందిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే, మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్రస్థాయి పదో మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మలిదశ వయసులో క్రీడలపై ఆసక్తి పెంపొందించుకొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడాంశాల్లో ప్రతిభను కనపరచడం సంతోషకరమన్నారు. 40 సంవత్సరాల వయసు నుంచి 90 సంవత్సరాల వయస్సు గల క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. అనంతరం వివిధ క్రీడాంశాల్లో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, మర్రి లక్ష్మణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభు కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇక్బాల్, కోశాధికారి లక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దళిత సర్పంచ్‌పై వివక్ష

- కర్ధనూర్ సర్పంచ్ భాగ్యలక్ష్మి సత్యనారాయణ
- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా

నవతెలంగాణ - పటాన్ చెరు



'దళిత సర్పంచ్ అయినందుకే నా నాపై ఇంత వివక్ష చూపుతారు' అని కర్ధనూర్ సర్పంచ్ భాగ్యలక్ష్మి సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని కర్ధనూర్ గ్రామంలో ఉప సర్పంచ్ వడ్డే కుమార్, పాలకవర్గంతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ శనివారం కర్ధనూర్‌లో జరిగిన ప్రజాపాలనలో మాజీ సర్పంచ్ మాధవి భర్త ఓడిఎఫ్ ఉద్యోగి బాలయ్యగౌడ్ గ్రామ ప్రథమ పౌరాలు అని కూడా చూడకుండా వివక్షత చూపిస్తూ అవమానకరంగా దుర్భాష లాడారని వాపోయారు. సర్పంచ్‌గా ప్రజలకు జవాబుదారీగా పని చేస్తున్నానని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తులు ప్రతి ఒక్కరికి అందేలా చూడడం తన బాధ్యత అన్నారు. మాజీ సర్పంచ్ భర్త తమ్ముడు పంచాయతీ సిబ్బందితో దరఖాస్తు ఫారాలను తన ఇంటి వద్దకు తీసుకురావాలని బెదిరించారని తెలిపారు. అధికారుల ముందు తప్పులు లేకుండా దరఖాస్తు ఫారాలు నింపాలని అన్నందుకు బాలయ్యగౌడ్ వచ్చి మహిళా సర్పంచ్ అని చూడకుండా నీ పదవి ఇంకో నెల అయితే పోతుందని ఇష్టానుసారంగా దుర్భాషలాడారని, దరఖాస్తులను వృథా చేయకూడదని అన్నందుకు తన తమ్మునికి ఫోన్ చేసి బెదిరిస్తావా అని, నిన్ను సర్పంచ్ చేసింది నేను.. అసలు నువ్వు సర్పంచ్‌వేనా అని అగౌరవంగా మాట్లాడారని చెప్పారు. అతనిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అమృత, నరేష్ చారి, నరేష్ చారి, సుభాష్ గౌడ్, స్రవంతి, గౌరీ స్వరూప, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాల దరఖాస్తులను అందరికీ ఇవ్వాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్

నవతెలంగాణ-సంగారెడ్డి



గ్యారంటీ పథకాల దరఖాస్తులను అందరికీ ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు. సంగారెడ్డి మండలం కులబ్‌గూర్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ శనివారం సందర్శించారు. ఆరు గ్యారంటీ దరఖాస్తు ఫారాలు నింపి ఇవ్వడంతో పాటు సలహాలు సూచన చేస్తూ దరఖాసుదారులకు సహాయం చేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాని స్వాగతిస్తున్నామన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. దరఖాస్తు ఫారాల కొరత ఉన్నదని, అందరికీ సరిపోను దరఖాస్తు ఫారాలు ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలని కోరారు. ఇండ్ల స్థలం లేని వాళ్లకు స్థలం ఇచ్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలన్నారు. రైతు భరోసా కాలంలో ఉపాధి హామీ కూలీలకు జాబ్‌కార్డు లేనివారికి వ్యవసాయ కూలీలుగా గుర్తించి రైతు భరోసా వర్తింపజేయాలన్నారు. దరఖాస్తుదారుల బ్యాంక్ అకౌంట్ సంబంధించిన వివరాల కాలం ఉండాలన్నారు. దరఖాస్తు ఫారాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఎంపిడీవో రవీందర్ అడగగా అందరికీ సరిపోను దరఖాస్తులు ఇస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గణేష్, గ్రామ ఉప సర్పంచ్ హాశం అలీ, వార్డు సభ్యులు కృష్ణ, జావేద్, హర్షవర్ధన్, అంగన్వాడీ, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రజలకు చేరువకావాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ- కొల్చారం

ప్రజాపాలన ప్రజలకు చేరువ చేయడంతో పాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన తీసుకొచ్చిందని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం మండల పరిధిలోని పైతరలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి, అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ అర్జీదారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమంతో ఆరు గ్యారంటీలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ కేంద్రానికి వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు స్వీకరించి రసీదు ఇవ్వాలని ఆదేశించారు. దరఖాస్తులు ఉచితంగా ఇస్తున్నామని, ఎవరైనా డబ్బులకు దరఖాస్తులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంతోష ఎల్లేశం, ఎంపీటీసీ సభ్యులు ఆదాం, డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్, ఎంఈఓ నీలకంఠం, ఆర్ ఐ ప్రభాకర్, ట్రాన్స్కో ఏఈ హైమద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కోనాయిపల్లిలో దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన కలెక్టర్

నవ తెలంగాణ కొండపాక



కుకునూరుపల్లి మండలం కోనాయిపల్లి గ్రామంలో ఆరు గ్యారెంటీల అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ శనివారం పరిశీలిం చారు. దరఖాస్తుదారులతో కలెక్టర్ కొద్దిసేపు మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల గురించి చెప్పారు. కార్యక్రమంలో ఆర్డిఓ బన్సీలాల్, గ్రామ సర్పంచ్ మిట్టపల్లి వసంత రుషి, స్పెషల్ ఆఫీసర్ నాగేందర్ పలువురు అధికారులు పాల్గొన్నారు. అలాగే మంగోల్, ఖమ్మంపల్లి, గిరాయిపల్లి, అంకిరెడ్డిపల్లి, జప్తి నాచారం గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా, పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పథకాల అమలు

- సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవ తెలంగాణ - పటాన్ చెరు

'కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందని, సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం మండలంలోని పోచారం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వం నేరుగా ప్రజల ముందుకు వచ్చి సమస్యలను తెలుసుకునేందుకే ప్రజాపాలన చేపట్టిందని చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అమల్లోకి తెచ్చే బాధ్యత యంత్రాంగానిదని పేర్కొన్నారు. ప్రభుత్వమే ప్రజల ముందుకు వచ్చి దరఖాస్తులను స్వీకరించి అమలు చేస్తుందన్నారు. దరఖాస్తులను కౌంటర్లలో అధికారులకు ఇచ్చి రసీదు పొందాలని సూచించారు. సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులకు మంత్రి రసీదులు అందజేశారు. కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, పటాన్ చెరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డిఎస్పి పురుషోత్తం రెడ్డి, ఆర్డీవో రవీందర్ రెడ్డి, తహసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో బన్సీ లాల్, పలు శాఖల అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ - అమీన్ పూర్

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బందం కొమ్ము ఏడవ వార్డులో ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, అనంతరం కౌంటర్లను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఆర్డీవో రవీందర్ రెడ్డి, అమీన్పూర్ తాసిల్దార్ గౌరీ వత్సల్య, డిప్యూటీ తహసిల్దార్ బాలరాజు, కాంగ్రెస్ పార్టీ పటాన్చెరువు నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్,మున్సిపల్ కమిషనర్, అమీన్పూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ కాలనీనవాసులు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ రామచంద్రాపురం





పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డ్, న్యూ ఎంఐజిలో గల ప్రభుత్వ పాఠశాలలో శనివారం ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అధికారులు ప్రజలకు గ్యారెంటీలపై స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ శరత్, పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత జాతర సాగాలి

కొమురవెల్లి మల్లన్న జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన మంత్రి సురేఖ

నవ తెలంగాణ కొండపాక



కొమురవెల్లి మల్లన్న జాతరను అధికారులు సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ప్లాస్టిక్ రహితంగా నిర్వహించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. మల్లన్న జాతర ఉత్సవాలపై కొండపాక మండలం నాగుల బండ వద్దగల మినర్వా హరిత హోటల్లో శనివారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మల్లన్న జాతర ఎప్పటికీ చర్చించుకునేలా ఈ సంవత్సరం నిర్వహించాలన్నారు. బారికేడ్లను ఏర్పాటు చేసి ప్రజలకు సులభంగా జాతరలో పాల్గొనే విధంగా చూడాలన్నారు. ఎక్కడా ప్లాస్టిక్, చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రోడ్లపై చెత్తాచెదారం పడేయకుండా డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. క్లీన్ కొమురవెల్లిగా ఉంచాలని సూచించారు. జాతరకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రద్దీ ఎక్కువగా ఉంటే బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. కొండపైకి వెళ్లడానికి బ్యాటరీ రిక్షాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సూచించారు. ప్రొటోకాల్ పాటించలేదంటూ జనగామ ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్‌రెడ్డి సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోయారు. ఈ విషయంలో మంత్రి మాట్లాడుతూ ప్రొటోకాల్ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రొటోకాల్ విషయం ఎలా పాటించారో అందరికీ తెలుసన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన తెలంగాణ జట్టు



నవ తెలంగాణ - సిద్దిపేట: కర్ణాటక రాష్ట్రంలోని విజయపురలో జనవరి 9 నుండి 12 వరకు జరిగే 25వ జాతీయస్థాయి రోడ్ సైక్లింగ్ ఎంపిక పోటీలకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన జట్టును రాష్ట్ర సైక్లింగ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి బి. విజయకాంత్ రావులతో పాటు జిల్లా సైకిల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బండారిపల్లి శ్రీనివాసులు, జంగపల్లి వెంకట నరసయ్య ప్రకటించారు. శనివారం వారు మాట్లాడుతూ ఈ మధ్య రంగనాయక సాగర్ పై 8వ రాష్ట్రస్థాయి రోడ్ సైక్లింగ్ ఎంపిక పోటీలలు జరిగాయని తెలిపారు. ఇక్కడ ఎంపికైన వారే జాతి స్థాయిలో పాల్గొంటారని అన్నారు. ఎంపికైన వారిలో బాలికల విభాగం నుండి శిల్పా చౌహాన్, పంచల స్వాతి, (నిజామాబాద్), సిద్దిపేట జిల్లా నుండి ఆరే రాజమణి, పచ్చిమట్ల రవళి, కొయ్యడ హర్షిత, రిజ్వానా, హైదరాబాదు నుండి పల్లవి రత్నిక , బింద్యా, రాజకుమారి (వరంగల్), మౌనిక (నిర్మల్), మేడ్చల్ నుండి స్రవంతి రెడ్డి, వర్షా రేఖ, బాలుర విభాగం నుండి అబ్బుర బోయిన రామకృష్ణ, మిట్టపల్లి దామోదర్, నీలి రాకేష్, నీలి జశ్వంత్, ఐలేని వరుణ్ రెడ్డి, హైదరాబాదు నుండి గౌతమ్ రెడ్డి, శివ, కౌశిక్, శస్వా సింగ్, చిరాయిషు పట్వర్ధన్, పైజాన్, అల్లాడి మనోహర్ , ఉచర్ బట్టార్, రంగారెడ్డి నుండి అరుణ్ శరత్, అనూష్ నేత , మోసిన్, తనిష్క్, సాయి చరణ్ (మహబూబ్ నగర్) లు ఎంపికైనట్లు తెలిపారు. క్రీడాకారులను రాష్ట్ర సైకిలింగ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పి మల్లారెడ్డి, భూలోకం విజయ్ కాంతారావు, మాక్స్వెల్, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి, నాగేందర్, స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్ పాల సాయిరాం , సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవెరుగు మంజుల రాజనర్సు, సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిసిపి శ్రీనివాసులు, పన్యాల రామేశ్వర్ రెడ్డి, సుజాత, ఖేలో ఇండియా శిక్షకులు సంజీవ్, చింతకింది శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఇలానే చేస్తా.. ఎవడేం చేస్తాడో చూస్తా

- నాసిరకంగా పీహెచ్‌సీ భవన నిర్మాణం

నవతెలంగాణ ములుగు

'నేను ఇలానే చేస్తా.. ఎవడేం చేస్తాడో చూస్తా' అంటూ కాంట్రాక్టర్ ఎదురు దాడికి దిగుతున్నాడు. నాసిరకంగా పీహెచ్‌సీ భవన నిర్మాణం పనులు చేస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. నిబంధనలను భేఖాతరు చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మామిడియాల గ్రామంలో ఆర్అండ్ఆర్ కాలనీ నిధులు రూ.64 లక్షలతో పీహెచ్‌సీ భవన నిర్మాణం చేపడుతున్నారు. భవన నిర్మాణానికి నాసిరకం ఇటుక వినియోగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాసిరకం సోకోట్లు ఎందుకు బిగిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తే కాంట్రాక్టర్ సరైన సమాధానం ఇవ్వకుండా బెదిరిస్తున్నారని వాపోతున్నారు. నిబంధనల ప్రకారం భవనం నిర్మించాలని ఏఈ చెప్పినా కాంట్రాక్టర్ వెంకటేశం వినడం లేదని పేర్కొంటున్నారు. 'నాకు పెద్దపెద్ద నాయకులు తెలుసు. నేను ఇలానే చేస్తా. ఏం చేస్తారో చూస్తా' అంటూ దురుసుగా సమాధానం ఇస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





చర్యలు తీసుకోవాలి



మామిడాల గ్రామంలో పీహెచ్‌సీ భవనాన్ని కాంట్రాక్టర్ వెంకటేశం నాసిరకంగా నిర్మిస్తున్నారు. నాసిరకం ఇసుక, ఇటుకలు వాడుతున్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ఉండాలని కాంట్రాక్టర్‌ను కోరితే దబాయిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వినతి.

\- పచ్చిమడ్ల నాగరాణి శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్

జిల్లాలో నెల రోజులపాటు పోలీసు యాక్ట్ అమలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు (జనవరి 1వ తేది నుంచి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కాబట్టి పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలన్నారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సదాశివపేట

ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి సూచించారు. సదాశివపేట మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో శనివారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వమే ప్రజల చెంతకు వచ్చి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నదన్నారు. దళారుల ప్రమేయం లేకుండా సంక్షేమ ఫలాలను అర్హులకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూజ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడిల రాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.



లోక్ అదాలత్‌తో ప్రజలకు మేలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

లోక్ అదాలత్ ప్రజలకు సత్వర న్యాయం జరిగి మేలు చేకూరుతుందని జడ్జి మంతాని శ్రీధర్ అన్నారు. సివిల్ మున్సిపల్ కోర్టులో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. రాజీ మార్గమే మేలు అని అన్నారు. చిన్న చిన్న మనస్పర్థలతో గొడవ పడి కోర్టు కేసుల్లో తిరగడం కన్నా.. రాజీ చేసుకో వడం మేలు అని అన్నారు. నేడు జరిగిన లోక్ అదాలత్‌లో కొన్ని కేసులకు సంబంధించి రాజీ చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు భోజిరెడ్డి మారుతిరెడ్డి, లక్ష్మణరావు, అలిగే జీవన్, రాజు, సుధాకర్, సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ప్రతి ఒక్కరూ ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, కౌన్సిలర్ చంద్రారెడ్డి అన్నారు. బొల్లారంలోని 15,16,4వ వార్డులో శనివారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనవరి ఆరో తేదీ వరకు గడువు ఉందన్నారు. ముఖ్యంగా బొల్లారంలోని పేదలు,కార్మికులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, ఆర్వో శ్రీధర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ 'ఆరు గ్యారెంటీ'ల అమలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

అర్హులైన ప్రతి ఒక్కరూ ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని.. అర్హులందరికీ ఈ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లగూర్ల లక్ష్మారెడ్డి, 15 వార్డు కౌన్సిలర్ పుల్లగూర్ల సంతోషా లక్ష్మారెడ్డిలు అన్నారు. 15వ వార్డులో 'అభయ హస్తం' ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించి దరఖాస్తు స్వీకరణకు శనివారం జరిగిన 'ప్రజాపాలన' కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా వారు హాజరై మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొత్వాల్ కృష్ణా రెడ్డి, పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



రోడ్డు మరమ్మతు చేపట్టాలని 'ప్రజాపాలన'లో వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి

రోడ్డు మరమ్మతులు, విస్తరణ, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రజా పాలన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. మల్కాపూర్ కూడాలి నుంచి రాజంపేట, ఇందిరా కాలనీ జంక్షన్ వరకు బీటీ రోడ్డు అనేక చోట్ల గుంతలు పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వెంటనే వీధి దీపాలు, మల్కాపూర్ కూడలి నుంచి తోడేలు గూడెం, రాజంపేట ఇందిరా కాలనీ జంక్షన్ వరకు బీటీ రోడ్డు మరమ్మతు, విస్తరణ చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు ఫారాలను ఇంటింటికి ఇవ్వాలి



నవతెలంగాణ-సదాశివపేట

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ఫారాలను అధికారులు ప్రతి ఇంటింటికి తిరిగి ఇవ్వాలని, ప్రజలకు అధికారులు ప్రజలలో ఉన్న అనుమానాలను నివృత్తి చేసి ప్రజలకు అర్థమయ్యేటట్లు చెప్పాలని సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పరిపాలన కార్యక్రమం సదాశివపేట పట్టణంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. అయితే ఏ వార్డుకు ఏ రోజు నిర్వహిస్తున్నారో అనేది అధికారులు ప్రజలకు చెప్పకుండానే నిర్వహి స్తున్నదని ప్రవీణ్ కుమార్ ఆరోపిం చారు. చాలా మందికి ప్రభుత్వ ఫారాలు అందడం లేదన్నారు. మార్కెట్‌లో, బయట జిరాక్స్ షాప్‌లలో దరఖాస్తు ఫారాలు విక్రయిస్తున్నా.. అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజల వద్దకు పాలన ప్రభుత్వం ప్రచారం చేస్తున్నా.. పేద ప్రజలకు మాత్రం ఫారాలు అందడం లేదన్నారు. కాబట్టి ఇంటింటికీ వెళ్లి అధికారులే ప్రజలకు ఈ ఫారాలను అందజేయాలన్నారు.

ఇబ్బందులు ఇంకెన్నాండ్లు?



- 5 ఏండ్లు గడిచినా పూర్తికాని వంతెన
- అధికారులు, పాలకుల తీవ్ర నిర్లక్ష్యం
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

నవతెలంగాణ-ఝరాసంగం

మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేలా.. దూర భారం తగ్గించేందుకు చేపట్టిన వంతెన నిర్మాణ పనులు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. అధికారులు, పాలకుల జాప్యంతో 5 ఏండ్లు గడుస్తున్నా పనులు మాత్రం పూర్తి కాలేదు. చిలేపల్లి శివారులోని ఈ వంతెన పూర్తి అయితే స్థానికంగా ఉన్న నాలుగు గ్రామాల ప్రజలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వచ్చే భక్తులకు సంగమేశ్వర ఆలయానికి వచ్చే దూరభారం తగ్గుతుంది. కానీ ఐదేండ్లుగా పనులు మాత్రం ముందుకెళ్లకపోవడంతో దూరభారం తగ్గుతుందనుకున్న ప్రయాణికుల ఆశలు ఆవిరైపోతున్నాయి. పాలకుల నిర్లక్ష్యంతోనే కాంట్రాక్టర్లు వంతెన నిర్మాణపు పనుల్లో జాప్యం చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని చిలేపల్లి గ్రామ శివారులో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద రూ.55 లక్షలతో 2017 ఆగస్టు 11న ఝరాసంగం నుంచి పొట్టిపల్లి వయా బర్దిపూర్, చిలేపల్లి రోడ్డుపై 2/8 నుంచి 3/0 కిలోమీటర్ల వంతెన నిర్మాణం చేపట్టారు. అయితే ఇప్పటివరకు ఆ పనులు పూర్తి కాకపో వడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్త ప్రభుత్వంలోనైనా ఈ నిర్మాణ పనులను పాలకులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పూర్తి చేయాలని కోరుతున్నారు.

వంతెనలపై ప్రజాప్రతినిధులు దృష్టిసారించేనా?

ఝరాసంగం మండలం పర్యాటక కేంద్రంగా సంగారెడ్డి జిల్లాలో పేరుగాంచింది. వ్యాపారపరంగా మరింత అభివృద్ధి చెందుతూ వస్తోంది. రోజురోజుకూ వ్యాపార పరంగా పెద్దపెద్ద వెంచర్లు పెద్దసంఖ్యలో నెలకొనడంతో చుట్టు పక్కల గ్రామాల రోడ్లు అన్ని రద్దీగా మారుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు పెద్దఎత్తున్న తరలి వస్తున్నారు. అంతేకాకుండా ప్రతీ సోమవారం కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు కర్ణాటక, మహారాష్ట్రతో పాటు స్థానికంగా ఉన్న గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు చిలేపల్లి వంతెన మార్గం నుంచే వెళ్తుంటారు. అంతేకాకుండా అన్ని రకాల కూరగాయలను సంతకు చేరాలంటే ఈ రోడ్డునే రైతులు ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. కాగా ఈ మార్గాన్ని గతంలో ప్రజలకు అనుగుణంగా నిర్మాణం చేసినప్పటికీ.. ప్రస్తుతం పెరిగిన జనాభాకు, ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న వారితో నిత్యం ఆ ప్రాంతం నుంచి ప్రయాణించాలంటేనే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఈ విషయమై దృష్టి సారించాలని, చిలెపల్లి గ్రామ శివారు వద్ద పూర్తికాని వంతెన నిర్మాణంపై ఆలోచన చేయాలని ఆయాగ్రామాల ప్రజలు, పలువురు వాహనదారులు కోరుతున్నారు.

నిధులు మంజూరయ్యాయి.. త్వరలో ప్రారంభిస్తాం

ఐదేండ్ల నుంచి పనులు జరుగుతున్న విషయం వాస్తవమే. గత కాంట్రాక్టర్ 80 శాతం వరకు పనులను పూర్తి చేశారు. ప్రస్తుతం కాంట్రాక్టు వేరే వాళ్ళకి అయింది. ఆరు నెలల క్రితం రూ.16 లక్షలు మంజూరయ్యాయి. మిగిలిన పనులను త్వరలోనే ప్రారంభించి.. పూర్తి చేస్తాం.

\- క్రిష్ణరావు, పంచాయతీరాజ్ ఏఈ, ఝరాసంగం

5వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 ఏడాదికి గాను 5వ తరగతిలో ప్రవేశాల కోసం బాల బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రాంతీయ పర్యవేక్షకులు ఎం.భీమయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 6వ తేదీలోగా రూ.100 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీన, ఎంపిక చేసిన ప్రవేశ పరీక్ష కేంద్రాలలో ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్షలో తెలుగుకు 20 మార్కులు, ఇంగ్లీషుకు 25 మార్కులు, గణితానికి 25 మార్కులు, మెంటల్ ఎబిలిటీకి 10 మార్కులు మొత్తంగా వంద మార్కులతో కూడిన ప్రశ్నాపత్రం ఉంటుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్ల ప్రకారం ఎంపిక జరుగుతుందన్నారు. దరఖాస్తులను htti://tgcet.cgg.govin ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం దగ్గర్లో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలన్నారు.

నేటి సీపీఐ(ఎం) జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయండి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కేంద్రంలో నేడు(ఆదివారం) జరగనున్న సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి జి. జయరాజు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో ఉదయం 10 గంటల కు సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్కా రాములు హాజరవుతారన్నారు. కాబట్టి పార్టీ జిల్లా కమిటీసభ్యులు, శాఖ కార్యదర్శులు సకాలంలో హాజరుకావాలని కోరారు. భవిష్యత్తు కర్తవ్యాలను చర్చించడం కోసం ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి



నవతెలంగాణ-రామచంద్రాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరిస్తున్న దరఖాస్తు దారుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్ గ్యారంటీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. భారతినగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజీ, బొంబాయి కాలనీల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి అధికారం అప్పజె ప్పారని, వాటి అమలులోను అదే చిత్తశుద్ధి చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, పరమేష్ యాదవ్ అధికారులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా మహాపడిపూజ

పాల్గొన్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-హత్నూర

మండలంలోని తార్కాన్‌పేట్‌లో ఆ గ్రామ సర్పంచ్ చంద్రగౌడ్ పర్యవేక్షణలో మామిడిపల్లి మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గంగాధర్ గురుస్వామి పూజ చేయగా, జంగిరెడ్డి స్వామి గానంతో భక్తులు మైమరిచిపోయారు. గణపతి, నరసింహస్వామి, పరమశివుడి అవతారంతో వచ్చిన స్వాములు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మహా పడిపూజతో ఈ ప్రాంతంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు దైవమయం అయ్యాయన్నారు. ఏడాది చివరన అయ్యప్ప స్వామి మహా పడిపూజ చేయడం మంచి పరిణామమన్నారు. రాబోయే కొత్త సంవత్సరంలో నియోజకవర్గం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వారి అనుకున్న లక్ష్యాలను సాధించే దిశగా ప్రయాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ చంద్రగౌడ్, ఎంపీపీ వావిలాల నరసింహులు, జెడ్పీటీసీ ఆంజనేయులు, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరమ్ మం డల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనకు దరఖాస్తుల వెల్లువ









నవతెలంగాణ-జిన్నారం

ప్రజా పాలన కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజైన శనివారం జిన్నారం మండల పరిధిలోని రాళ్లకత్వ, జిన్నారం గ్రామపంచాయతీ కేంద్రాల వద్ద చేపట్టిన సభలకు దరఖాస్తులు భారీగా వచ్చాయి. ఉదయం నుంచి అధికారులు ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద జనం తాకిడి కనిపిం చింది. జిన్నారంలో 467, రాళ్లకత్వంలో 380 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. మూడ్రోజులపాటు వివిధ గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులు మొత్తం కలిపి 2392 వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, సర్పంచులు అంతి రెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, రమ మల్లేష్ ఎంపీటీసీలు కోరబోయిన లావణ్య నరేష్, స్వాతి ప్రభాకర్ రెడ్డి, జిన్నారం తాసిల్దార్ రవి కుమార్, ఎంపీడీవో రాములు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాష్ తదదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుదారులకు నరేష్ బృందం సాయం..

మండల కేంద్రమైన జిల్లాలో శనివారం ప్రజా పాలన కార్యక్రమానికి భారీగా హాజరైన దరఖాస్తుదారులకు యువ నేతలు కోరబోయిన నరేష్, నరేందర్ గౌడ్, ఎర్రవాలి ప్రవీణ్, రవి తదితర బృందాలు దరఖాస్తుదారులకు ఫారాలను నింపడంలో ఓపికగా వివరాలను చెబుతూ సాయం అందించారు.

మునిపల్లి : మండలంలోని మేళాసంఘం, పెద్దచల్మెడ, మద్దుంపల్లి గ్రామాల్లో శనివారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తహసీల్దార్ తెన్ మొళి, మండల విద్యాధికారి దశరథ్, మండల పంచాయతీ అధికారి అంజనీ దేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 294 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివకుమార్, సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డులో శనివారం మూడోరోజు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆరు పథకాల అమలు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్న దన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ, కాలనీ వాసులు, మున్సిపల్ అధికారులు, నాయకులు, కౌన్సిలర్, వైస్ చైర్మెన్ పరశురాం, తాయిర్ అలీ మండల పార్టీ అధ్యక్షు లు, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి, మజారుద్దీన్, రాజు, అంజగౌడ్ కళ్ళు గీత జిల్లా ఉపాధ్యక్షులు, ఇమామ్ పాల్గొన్నారు.

నాగలిగిద్ద మండల పరిధిలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రహీం, పండరి అధికా రులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్, అంగన్వాడి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బాధ్యతాయుత విధి నిర్వాహణ సంతృప్తినిచ్చింది



నవతెలంగాణ-పట్‌పల్లి

ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని.. విధి నిర్వహణలో ఇన్నాండ్లుగా ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా విధి నిర్వహణను బాధ్యతాయుతంగా నిర్వహించడం సంతృప్తినిచ్చిందని ఎంపీడీఓ జగదీశ్వర్ అన్నారు. అందరి మన్ననలు పొంది పదవి విరమణ కావడం సంతోషంగా ఉన్నదన్నారు. టైపిస్ట్‌గా ఆయన ఉద్యోగ ప్రస్థానం ప్రారంభమై.. అంచలం చెలుగా ఎంపీడీఓ స్థాయికి ఎదిగారు. 2022లో న్యాల్కల్ నుంచి బదిలీపై వట్‌పల్లి ఎంపీడీఓగా వచ్చారు. వచ్చే జూన్ వరకు ఆయన ఉద్యోగ సమయం ఉన్నప్పటికీ.. ఆరు నెలల ముందుగానే స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశా రు. ఈ మేరకు మండలాభివృద్ధి కార్యాలయ సిబ్బంది ఆధ్వ ర్యంలో 'ఉద్యోగ విరమణ' కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇన్నాం డ్లుగా తనకు విధి నిర్వాహణలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఆయన్ను శాలు వాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ షంబిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించండి

'ప్రజాపాలన'లో ఎమ్మెల్యే ఫోటో లేకపోవడంపై సీడీసీ చైర్మెన్ ఫైర్



నవతెలంగాణ-సంగారెడ్డి

'అభయహస్తం' ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రజాపాలనలో సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఫోటో లేదని సీడీసీ చైర్మెన్ కసాల బుచ్చిరెడ్డి ఫైర్ అయ్యారు. అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడం సరికాదని మండిపడ్డారు తాము అధికా రంలో ఉన్న పుడు ప్రతిపక్ష ఎమ్మెల్యేపై వివక్ష చూపలేదని.. ప్రోటోకాల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న జగ్గారెడ్డి అధికార కార్యక్రమాలకు రాకున్నా.. ప్రోటోకాల్ ప్రకారం ఆయన ఫోటో వేసి కార్యక్రమాలు జరిపామన్నారు. ప్రోటో కాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే ఫోటో వేయకపోవడం ప్రజా స్వామ్యంలో మంచి పద్ధతి కాదన్నారు. జిల్లా అధికారులు, మంత్రి ప్రోటో కాల్ విషయంలో వివక్ష చుపొద్దని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రోటోకాల్ విషయంలో ఆందోళన చెందొద్దని పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీ హామీలు అమలు చేయడంపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

శబరి యాత్రకు అయ్యప్ప భక్తులు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని ఉట్ల గ్రామం నుంచి శనివారం అయ్యప్ప స్వాముల బృందం ఇరుముడులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి శబరిమల అయ్యప్ప యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి కు సంబంధించిన పూజా కార్యక్రమాలను స్థానికులు అయ్యప్ప భక్త బృందం ఘనంగా నిర్వహించారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-జోగిపేట

దేశంలో అందరికీ శాస్త్రీయ విద్యా విధానం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జోగిపేట కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎం కాలేజ్‌లో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భ ంగా స్వతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం ఎస్ఎఫ్ఐ పతాకాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడు తూ.. విద్యార్థి పోరాటాలకు దిక్సూచి అయిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 1970 డిసెంబర్ 30,31 తేదీల్లో కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రం పట్టణంలో ఆవిర్భవించిందన్నారు. అధ్యయనం-పోరాటం నినాదాలతో దేశవ్యాప్త విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో గత 54 ఏండ్లుగా విద్యార్థులను, ప్రజలను చైతన్య పరుస్తున్నదన్నారు. భగత్‌సింగ్, సావిత్రి బాయి, అంబేద్కర్ లాంటి మహనీయుల స్ఫూర్తితో సమసమాజ స్థాపనకు కృషి చేస్తున్నదన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించే విద్యా వ్యతిరేక విధానాలపై నిరంతరం మిలిటెంట్ పోరాటాలను సాగిస్తున్నదన్నారు. ప్రాణ త్యాగాలకు కూడా వెనుకాడని ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. అలాగే దేశంలో అత్యధిక మెంబర్‌షిప్ కలిగిన సంఘం కూడా ఎస్ఎఫ్ఐ అని కొని యాడారు. కొఠారి కమిషన్.. విద్యపై కేంద్ర ప్రభుత్వం 10శాతం నిధులు మరియు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 30శాతం కేటాయిం చాలని పేర్కొన్నా పాలక ప్రభుత్వాలు విద్యను విస్మరించడం దారుణమన్నారు. నూతన జాతీయ విద్యావిధాన రద్దుకోసం మేధావులు, విద్యార్థులను కలుపుకొని ఎస్ఎఫ్ఐ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. దేశానికి ప్రత్యామ్నాయ విద్యా విధానానికి తీసుకొచ్చేంతవరకు పోరాటాలు చేస్తునే.. అందరికి విద్య..ఉపాధి కల్పన కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, స్రవంతి, అఖిల, అనూష, రేణుక, గణేష్, సందీప్, వేణుశైలజ, శివకుమార్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సాహితి, వాగ్దేవి జూనియర్ కళాశాల్లో శనివారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లపల్లి రమేష్ మాట్లాడుతూ.. 1970లో కేరళ రాష్ట్రం తిరువనంతపురం లో ఎస్ఎఫ్ఐ ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు అనే విద్యార్థి ఉద్య మాలను చేపట్టిందన్నారు. ఎస్ఎఫ్ఐ 54వ వసంతాల సంద ర్భం గా భగత్‌సింగ్ జీవిత చరిత్రపై విద్యార్థులకు అవగాహన కోసం వ్యాస రచన పోటీ నిర్వహించినట్టు తెలిపారు. విద్యార్థులందరూ భగత్‌సింగ్ బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ డివిజన్ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, మండల నాయకులుపవన్, రాహుల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థుల క్షేత్ర ప్రదర్శన



నవతెలంగాణ-నర్సాపూర్

హైదరాబాద్ మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు కౌడిపల్లి మండల పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణ పొందుతున్నారు. అయితే రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్‌పిరియన్స్ ప్రోగ్రాంలో భాగంగా నర్సాపూర్ మండల పరిధిలోని మూసాపేట్ గ్రామంలో రైతుల సమస్యలను తెలుసుకొని పిఆర్‌ఏ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో మ్యాప్ వేసి, దీనిద్వారా రైతుల వనరుల సమస్యల పరిష్కారం కొరకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తునికి కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టులు, మూసాపేట గ్రామస్తులు, మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నమ్మిన తెలుగు దినపత్రిక

3

మెదక్

ఆదివారం | 31 డిసెంబరు 2023 | www.navatelangana.com

ప్రజాపాలనను పర్యవేక్షించిన జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రజాపాలనను జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబులు పర్యవేక్షించారు. దరఖాస్తు చేసుకోవడానికి వస్తున్న ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని వారు పేర్కొన్నారు. ఇప్పుడున్న 18 కౌంటర్లు సరి పోనట్లయితే కౌంటర్లను పెంచాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన ప్రజలకు దరఖాస్తు ఫారాలను నింపడంలో సూచనలు చేసి, వారి దరఖాస్తులను అధికారులకు సమర్పించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన అందరికి సంక్షేమ ఫలాలు అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ సీహెచ్ స్వామి, ఐకేపీ ఏ.పి.ఎం అశోక్, ఐకేపీ సీసీ శంకర్ యాదవ్, నాయకులు జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, మండల అధ్యక్షుడు మైలారం బాబు, ఎంపీటీసీ ఆకుల సుజాత గౌడ్, మాజీ వైస్ ఎంపిపి ఆకుల మల్లేష్ గౌడ్, సొసైటీ చైర్మన్ శంకర్ గౌడ్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి భూపతి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిమాణ్విత దేవి బంగారమ్మ తల్లి

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

కోరిన కోర్కెలు తీర్చే మాహిమాణ్విత బంగారమ్మ తల్లి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని మాజీ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కోరారు. శనివారం మనోహరాబాద్ మండలంలోని కాళ్ళకల్‌లోని బంగారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను దుబ్బాక ఎమ్మెల్యేగా గెలుపొందాలని కోరుకున్నట్టు తెలిపారు. కోర్కెలను తీర్చేతల్లిగా తనను దీవించడంతో దుబ్బాక ఎమ్మెల్యేగా గెలుపొందినట్టు తెలిపారు. మొక్కును తీర్చుకునేందుకు బంగారమ్మ తల్లిని దర్శించుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, వైస్ ఎంపీపీ యంజా విఠల్‌రెడ్డి, తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కాళ్ళకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, చంద్రయ్య, రాజు, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

అవినీతి రహిత పనుల కల్పనతో ఆర్థికాభివృద్ధి

ఉపాధి హామీ కూలీల ఆర్థిక అభివృద్ధితో ప్రభుత్వానికి గుర్తింపు తేవాలి

జిల్లా ఏపీడి వీరోజ



నవతెలంగాణ-చిలిపిచేడ్

అవినీతి రహిత పనులతో ఉపాధి హామీ ఈజీఎస్ కూలీల ఆర్థిక అభివృద్ధితో ప్రభుత్వానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని మెదక్ జిల్లా ఏపీడి వీరోజ అన్నారు. శనివారం మండల కేంద్రం చిలిపిచేడ్ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ప్రజాదర్బార్ రెండో విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ వీరోజ మాట్లాడుతూ మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో సామాజిక తనిఖీలు నిర్వహించి ఆడిట్‌ను పరిశీలించారు. మండలంలో రూ.2.08 కోట్ల పని జరిగిందన్నారు. రూ.1.73 కోట్లు కూలీల వేతనాలు ఇచ్చారన్నారు. మాస్టర్లు కొట్టివేయకుండా రాయాలని, రిజిస్టర్లు అప్డేట్ చేయాలన్నారు. రైతు కూలీలు ఉన్నవారు ఏదో ఒక వృత్తికి వచ్చేటట్టు చేపల పెంపకం, పారంపోడు, ఇంకుడు గుంతలు, కోళ్ల, గొర్రెలు, మేకలు, పండ్ల పెంపకం, బర్ల షెడ్లు వేసుకునేటట్టు ప్రయత్నం చేస్తే దిగ్విజయం అవుతుందన్నారు. రూ.12 వేలు పెనాల్టీ కింది స్థాయి నుంచి ఎఫ్ఎ, టిఏ, ఈసీల మీద ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిఓ (డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్) శ్రీహరి, అంబుడ్స్ పర్సన్ ప్రభాకర్, క్యూసి (క్వాలిటీ కంట్రోలర్ ఆఫీసర్) రమాకాంత్, ప్లాంటేషన్ మేనేజర్ శ్రావణ్ కుమార్, ఏపీవో శ్యామ్, ఎంపీఓ రమేష్ ,హెచ్ఆర్ మేనేజర్ రాజేందర్ రెడ్డి, ఈసీ భగవాన్ రెడ్డి, ఎస్ఆర్పీలు, పిఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు

అభయహస్తంకు ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలి

ఎంపీడీవో యాదగిరిరెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన అభయాస్తం కింద ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని మనోహరాబాద్ ఎంపీడీవో యాదగిరిరెడ్డి కోరారు. మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి (పీటి), లింగారెడ్డిపేట, పర్కిబండ, ముప్పిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో శనివారం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. లింగారెడ్డిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జెడ్పీ సీఈవో వెంకట శైలేష్, గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డిలు పాల్గొని పరిశీలించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కోనాయిపల్లి (పీటి) గ్రామంలో ఎంపీడీవో యాదగిరిరెడ్డి ముందుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలంతా ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మన్నె ధర్మేందర్, అధికారులు ఇరిగేషన్ ఏఈ అనురాధ, మిషన్ భగీరథ ఏఈ దివ్య, తదితర అధికారులు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-చేగుంట



చేగుంట పట్టణ కేంద్రం లోని శ్రీ కృష్ణవేణి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిం చారు. 2023 సంవత్సర అనుభవాలను మధుర జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఉపాధ్యాయులు, విద్యార్థులు వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2024కు స్వాగతం పలుకుతూ విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పాటలు డాన్సులు చేసి అందరిని అలరించారు. పాఠశాలలో ఇటీవల నిర్వహించిన పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చేగుంట లయన్స్ క్లబ్ ప్రతినిధులు మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లింగమూర్తి ప్రధానోపాధ్యాయులు వివేకవర్ధన్, వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో ఎస్ఎల్‌సి విజయవంతం



నవతెలంగాణ సంగారెడ్డి : సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఎస్ఎల్‌సి కార్యక్రమం శనివారం కనుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నోడల్ ఆఫీసర్ లింబాజి, ఎస్టీయు ప్రెసిడెంట్ సయ్యద్ సాబేర్ అలీ, పాఠశాల కరస్పాండెంట్ కే.ఆందోని రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లింబాజీ మాట్లాడుతూ విద్యార్థులు అభ్యసించే ప్రతి విషయాన్ని దేనికదే సాటి అని, అందులోని మెలకువలను నేర్చుకోవడానికి విద్యార్థులు ప్రయత్నించాలన్నారు. సాబేర్ అలి మాట్లాడుతూ విద్యార్థి దశలో తమ శక్తి సామర్థ్యాలను తెలుసుకోవాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కే.ఆంథోనీ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్‌సి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయన్నారు. ఇలాంటి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపర చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన పలు విషయాలకు సంబంధించిన నమూనాలను తిలకించడానికి వచ్చిన తల్లిదండ్రులకు సందేహాలను విద్యార్థులు నివృత్తి చేసిన విధానం పలువురిని ఆకర్షించిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తల్లిదండ్రులు, విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- **జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

నవతెలంగాణ-మెదక్

ప్రజాపాలనలో దరఖాస్తు స్వీకరణలో ప్రజలకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మెదక్ పట్టణంలోని 12వ వార్డు పరిధిలో ద్వారకా ఫంక్షన్ హాల్‌లో మూడవ రోజు శనివారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షిషా పాల్గొన్నారు. దరఖాస్తులు ఏ విధంగా పూరించి ఇస్తున్నారు, దరఖాస్తులు రిజిస్టర్లలో ఏ విధంగా నమోదు చేస్తున్నారనే అంశాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుకు తప్పని సరిగా రశీదు అందచేయాలని ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమాలలో తగినన్ని కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. జనవరి 6



వరకు దరఖాస్తులను స్వీకరిస్తారని, ప్రతి ఒక్కరి దరఖాస్తు తీసుకుంటారని, ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు జీరాక్సులు, ఒక ఫోటో దరఖాస్తుకు జోడించాలన్నారు. ప్రజల ముంగిట్లోకి వచ్చి ప్రజలకు అవసరమున్న పథకాలను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. దరఖాస్తులను సమర్పించడానికి వచ్చే ప్రజలకు దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడంతో పాటు వారికి సహకారాన్ని అందించాలని సూచించారు. దరఖాస్తు కేంద్రాల వద్ద దివ్యాంగులు, వృద్ధులు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లను, షామియానా, త్రాగునీరు ఇతర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలకు దరఖాస్తులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ మహేష్, డిటి శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన

- **ఎమ్మెల్యే సునీతా రెడ్డి**

నవతెలంగాణ-కౌడిపల్లి

ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే అధికారులను పంపి సమస్యలు పరిష్కరించడం మంచి విషయమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ తప్పులు లేకుండా ఆరు గ్యారంటీల ఫారంను జాగ్రత్తగా నింపి సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల కేంద్రమైన కౌడిపల్లి, కుట్లపల్లిలో జరుగుతున్న గ్రామసభలను ఎమ్మెల్యే సునీత రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించడంలో తప్పకుండా తాము సహకరించి మద్దతు తెలియజేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తేనే ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వారవుతారని తెలిపారు. ఆరు గ్యారంటీలని చెబుతున్నారు కానీ ఐదు గ్యారంటీలు మాత్రమే ఫామ్‌లో ఉన్నాయన్నారు. రైతులకు రైతు భరోసా అందక నాట్లు వేసే పనులు ఆగిపోయి ఇబ్బందులు పడుతున్నారన్నారు. రూ.4 వేల పెన్షన్ కూడా తొందరగా వేస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. అర్హత ఉన్న వారంతా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరికి దరఖాస్తు తీసుకునే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. దరఖాస్తు ఫారాల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. సమయం అయిపోయిందని ప్రజలు ఆందోళన చెందకుండా వచ్చేనెల 6వ తేది వరకు గడువు ఉందని అప్పటివరకు దరఖాస్తు ఫారాలు అందజేయవచ్చన్నారు. ప్రజలు ఇచ్చే దరఖాస్తు ఫారాలు తీసుకునేటప్పుడు అధికారులు విసుక్కోకుండా దరఖాస్తులు తీసుకొని వారికి ఉన్న సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్, ఎంపీపీ రాజు, జెడ్పీటీసీ కవిత, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఆంజనేయులు, మాజీ సీడీసీ చైర్మన్ దుర్గ గౌడ్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

తమ బతుకులు పనికిరాకుండా పోయాయి

మెదక్ జిల్లాను సిరిసిల్ల జోన్‌లో కలపడంతో తమ బతుకులు పనికిరాకుండా పోయాయని నిరుద్యోగులు ఎమ్మెల్యే సునీతారెడ్డి వద్ద



తమ గోడును వెళ్లబోసుకున్నారు. తల్లిదండ్రులు కష్టపడి అప్పులు తెచ్చి చదివిస్తే ఎందుకు పనికిరాని చదువుగా మారి వ్యవసాయ పనులు చేస్తూ, కంపెనీలలో కూలీలుగా మారామని కుకుట్లపల్లిలో నిరుద్యోగ యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని కోరుతూ ఎమ్మెల్యే సునీత రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ ఎమ్మెల్యేలంతా ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలిపితే కనీసం తమ పిల్లలకైనా ఉపయోగపడుతుందని, ఆశతో ఎంతోమంది నిరుద్యోగులం కోరుతున్నామంటూ ఎమ్మెల్యేకు విన్నవించారు.

పార్టీలకతీతంగా ప్రజాపాలన

దళారుల ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు

కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి మరెల్లి అనిల్

నవతెలంగాణ- కొల్చారం

పార్టీలకతీతంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మరెల్లి అనిల్ అన్నారు. శనివారం మండలంలోని పైతర గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీ పథకాలను అర్హులైన పేదలకు అందించడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే పార్టీలకతీతంగా పనిచేయాల్సి ఉండగా బీఆర్ఎస్ నాయకులు అనవసర విషయాలతో కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇప్పటి వరకు మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించలేదని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు ఏ ఒక్కరికి రాలేదన్నారు. కేసీఆర్ ఏదైతే గడిల పాలనతో ప్రజలను ఇబ్బందులకు గురిచేశారో అట్టి పాలనను ప్రజల ముంగిటకే



తెచ్చి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సీఎం రేవంత్ రెడ్డి కంకణ బద్ధులై పనిచేస్తున్నారన్నారు. గతంలో బీఆర్ఎస్ చేసిన అరాచక రాజకీయాల నుంచి ప్రజలు విముక్తి చెంది నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు ఏకమై కాంగ్రెస్ పార్టీని గెలిపించారని గుర్తు చేశారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత లేదన్నారు. అలాగే పైతర గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు యాదవ రెడ్డి, ఉపాధ్యక్షులు భూమయ్య, నాయకులు రాంచందర్, శేఖర్, అంతయ్య, ఇబ్రహీం, శివకుమార్, కార్తీక్, యాదవరెడ్డి, ప్రభాకర్‌లు ఉన్నారు.

హోటళ్లలో సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు

- నిబంధనలకు నీళ్లొదులుతున్నారు
- పరిశుభ్రతను పాటించని నిర్వాహకులు
- చూసీ చూడనట్లు వ్యవరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-చిన్నశంకరంపేట

మండలంలోని పలు హోటళ్లలో సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తూ ప్రభుత్వ ఆశయాలకు గండి కొడుతున్నారు. హోటల్ నిర్వాహకులు నియమ నిబంధనలు పాటించకుండా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల స్థానంలో సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తున్నారు. చిన్న శంకరంపేట మండలంలోని గవ్వలపల్లి ఎక్స్ రోడ్‌లో వెలసిన పలు రకాల పూటకుల్ల వసతి గృహాలలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యాని సెంటర్లు పలు రకాల హోటల్లలో హోటల్ యజమానులు నియమ నిబంధనలు పాటించడం లేదు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను యదేచ్ఛగా వినియోగిస్తున్నారు. అంతేకాకుండా ఎలాంటి పరిశుభ్రత



పాటించకపోవడంతో ఆహార పదార్థాలు, తినుబండరాలపై ఈగలు, దోమలు వ్యాపిస్తున్నాయి. నిల్వచేసిన తినుబండరాలను హోటల్ నిర్వాహకులు విక్రయించడం వలన వాటిని భుజించిన ప్రజలు అస్వస్థతకు గురై ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు. అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాపాలన ఫలాలు ప్రజలకు అందజేస్తాం

నవతెలంగాణ-నార్సింగి

ప్రజా పాలన ఫలాలు ప్రజలకు అందజేస్తామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. మండల కేంద్రంలో శనివారం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద అధికారులు గ్రామ సభను నిర్వహించి ప్రజా పాలన కార్యక్రమం కొరకు 18 కౌంటర్లను ఏర్పాటు చేశారు. దరఖాస్తు చేయడానికి వస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంగ్రెస్ శ్రేణులు సహకారం అందిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల ఆదేశానుసారం జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పది సంవత్సరాల పరిపాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేక పోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనలో ప్రజలు పలు రకాల సమస్యలను ఎదురుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, తహసీల్దార్ షేక్



కరీం, ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్, ఎంఏఓ యాదగిరి, ఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, గ్రామ సర్పంచ్ ఎల్లం అశోక్ గుప్తా, పంచాయతీ ఈఓ వెంకటేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, టిపిసిసి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఈరప్ప యాదగిరి యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి బాచి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, మండల ఫిషర్మేన్ అధ్యక్షుడు సుధాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్, పార్టీ నాయకులు జహీర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

శబరికి బయలు దేరిన అయ్యప్ప స్వాములు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

13వ పడి పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు గురు స్వామి జగ్గ ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకుని శబరిమలకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గురుస్వామి జగ్గ ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ కఠిన నియమాలతో కూడిన అయ్యప్ప దీక్ష చేయడం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తొలగుతాయన్నారు. తాను అయ్యప్ప మాల ధరించడం వల్ల తన వ్యక్తిగత నడవడికలో కూడా చాలా మార్పులు వచ్చాయన్నారు. సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాళ్ళకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ ఎస్సీ కాళీదాసన్‌లు అయ్యప్ప దీక్ష వల్ల కలిగే



ప్రయోజనాలను వివరించారు. భక్తి శ్రద్ధల మధ్య అయ్యప్ప స్వాములు ఇరుముడులు కట్టుకుని శబరి మలకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాళ్ళకల్ ఎంపీటీసి నత్తి లావణ్య, అయ్యప్ప స్వాములు వి. గోపాల్, నాగరాజు, రంజిత్‌రెడ్డి, మురళి, చిట్టోజిపల్లి మాజీ సర్పంచ్ మద్ది లక్ష్మి నర్సయ్య నత్తి వసంత వెంకటేష్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ బడికోలు మాధవరెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

కార్పోరేట్ ఆసుపత్రులు గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బడికోలు మాధవరెడ్డి సూచించారు. మండలంలోని పోతారం గ్రామంలో మెడిసిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలలో చికిత్సలు చేసుకుని ముందు జాగ్రత్తలు తీసుకుంటే అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని సూచించారు. మెడిసిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్యశిబిరంలో బీపి, షుగర్, కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజంకుట్టు, కంథులు, థైరాయిడ్, గర్భసంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు, చర్మ సమస్యలు తదితర సమస్యలకు వైద్యం అందించనున్నట్టు తెలిపారు. ఉదయం నుంచి 2 గంటల వరకు సాగిన వైద్య శిబిరానికి గ్రామంలో మంచి స్పందన వచ్చింది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారికి ఉచితంగా వైద్య సేవలను అందించి మందులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బడికోలు ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వీరేశం, డాక్టర్లు జయకుమార్, శ్రీవి, దీపిక, నర్స్ అక్ష, మార్కెటింగ్ సంజయ్, నాగార్జున, రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాలి

నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



నవ తెలంగాణ-వెల్దుర్తి

నర్సాపూర్ నియోజకవర్గంలో అర్హులైన వారికి ప్రభుత్వ గ్యారంటీ పథకాలను చేరవేయాలని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శనివారం మాసాయిపేట మండలం కేంద్రంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా అధికారులు, ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండి అనునిత్యం వారికి సేవలు అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పినట్లుగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాలన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరించి, వెంటనే వారికి కాంగ్రెస్ పార్టీ పథకాలను అందించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ నాగరాజ్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తండ్రి మందలించాడని కొడుకు పురుగుల మందుతాగి ఆత్మహత్య



నవతెలంగాణ-నిజాంపేట

తండ్రి మందలించాడని కొడుకు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో చోటు చేసుకుంది. చల్మెడ గ్రామానికి చెందిన తుమ్మల కిషన్‌కు రెండు ఎకరాల భూమి ఉంది. ఈయన తమ్మునికి చెందిన ఎకరం భూమి ఇటీవలే కొనుగోలు చేశాడు. కూతురు పెళ్లి కూడా చేశారు. కిషన్ కుమారుడు తుమ్మల రాకేష్ (22) పీజీ వరకు చదువుకున్నాడు. అప్పులు పెరిగిపోవడంతో తండ్రి ఇబ్బందులు పడటానిన చూసిన రాకేష్ ఎకరం భూమి అమ్ముకుందామని తండ్రికి సలహా ఇచ్చాడు. 'భూమి పోతే భూమి దొరకదు బిడ్డా... ఏదైనా పని చేసుకుని అప్పులు తీర్చుకుందాం' అని రాకేష్‌ను తండ్రి మందలించాడు. ఏదైనా పని చేయాలని కుమారుడిని కోరాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన రాకేష్ నిజాంపేటకు పోతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. కల్వకుంట గ్రామ శివారులో రాకేష్ పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. శవమై కనిపించిన కుమారుడిని చూసి తండ్రి బోరున విలపించాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ మల్లాఖంబ్ పోటీలకు రాఘవపూర్ విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

గత రెండు రోజులపాటు నాగర్ కర్నూలు జిల్లా చారకొండలో జరిగిన రాష్ట్రస్థాయి మల్లాఖంబ్ పోటీల్లో రాఘవాపూర్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రోల్ల వెంకటస్వామి తెలిపారు. పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న బైతి అజయ్ అండర్ -14 బాలుర విభాగంలో అద్భుత ప్రతిభ కనపరచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉజ్జయినిలో జరిగే జాతీయ స్కూల్ గేమ్స్ మల్లాఖంబ్ పోటీలకు ఎంపికయ్యాడు. పంది బాబు అండర్ -17 విభాగంలో స్టాండ్ బైగా ఎంపికయ్యారని అన్నారు. జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు మంజు భార్గవి, గ్రామ సర్పంచి ఏర్వ రమేష్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి పన్యాల రామేశ్వర్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ రామిండ్ల కనకరాజు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్ధిపేట
ఆదివారం | 31 డిసెంబర్ 2023 | www.navatelangana.com

కుకునూరుపల్లిలో శ్రీరామ మందిర ప్రతిష్ట అక్షింతల ఊరేగింపు

నవతెలంగాణ-కొండపాక



అయోధ్య రామ మందిర ప్రతిష్ట అక్షింతలను కుకునూరుపల్లిలో శనివారం భక్తిశ్రద్ధలతో ఊరేగించి స్థానిక రామాలయం వద్దకు తీసుకువచ్చారు. కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని ఆంజనేయస్వామి దేవాలయం నుంచి గ్రామ వీధుల గుండా గ్రామంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయం వరకు కోలాటాలు, భజనలతో స్వామివారి పల్లకితో భక్తులు స్వామి వారి అక్షింతల కలిశాలను దేవాలయానికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్, ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల పాండురంగం, ఆర్యవైశ్య మహిళా సభ్యులు, యువకులు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో ప్రజల్లో ఆనందం



నవతెలంగాణ-సిద్దిపేట రూరల్

ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కుమారస్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పెద్ద లింగారెడ్డిపల్లి, పుల్లూరు, రాఘవాపూర్, సీతారాంపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ప్రజాపాలనను సద్వినియం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏ ఈ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కోదాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజల ఇంటింటా లబ్ధి చేకూరుతుందని కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు, రాఘవపూర్ గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలనలో ప్రజల నుంచి దరఖాస్తు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షలు వైద్య సేవలు ఆరు గ్యారెంటీలు పథకాలు అమలు చేయడం ఇచ్చిన మాట నిలబెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గరిపల్లి రాములు,



ఓబీసీ మండల అధ్యక్షులు వెంకట్, గ్రామ శాఖ అధ్యక్షులు కనకయ్య, అనీలు, రాములు, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

ప్రజాపాలనలో భాగంగా మూడోరోజు శనివారం నంగునూరు మండలంలోని ఖాతా, దర్గపల్లి, జేపీ తండా, ఘణపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాల దరఖాస్తులను స్వీకరించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అధ్యక్షత వహించారు. ఖాతా గ్రామంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో వేణుగోపాల్, తహశీల్దార్ అనిల్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు,మండల స్థాయి అధికారులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రోగ్రామ్‌ను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని మల్లంపల్లి , మోత్కులపల్లి, గొల్లపల్లి, పెద్దతండా, గ్రామాల్లోకి వెళ్లి 6 గ్యారంటీగా ప్రోగ్రాం గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐలయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుతో సబ్బండావర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పథకాలకు ప్రజల నుంచి భారీగా స్పందన వస్తుందని అన్నారు. ఈ పథకాల ద్వారా కాంగ్రెస్ కు పూర్వ వైభవం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ప్రజలు ఎవరు అపోహలకు పోవద్దని, ప్రతి ఇంటికి 6 గ్యారంటీల పథకాలు అందుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో సింగల్విండో డైరెక్టర్ బండి కుమార స్వామి, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ మంద పర్శరాములు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాండ్రాల దామోదర్, అంతకపేట



అధ్యక్షులు కాశబోయిన రవి, కాంగ్రెస్ నాయకులు దారావత్ తిరుపతి నాయక్, గుగులోత్ రాజు నాయక్, ఆయా గ్రామాల అధ్యక్షులు కొలిపాక సంపత్, గొర్ల సారయ్య, కొలిపాక అశోక్, తిరుపతి నాయక్, బబ్బురి యాదయ్య, సూదుల సతీష్, నాగులు, రవి, భాస్కర్ నాయక్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు, దూళ్మిట్ట మండలాల్లోని సలాక్‌పూర్, రేబర్తి, బైరాన్‌పల్లి, బెక్కల్, గ్రామాలలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో శనివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వంగా భాస్కర్ రెడ్డి, సర్పంచులు బండి శ్రీనివాస్ గౌడ్, కూకట్ల బాలరాజు యాదవ్, నాంపల్లి సవిత చంద్రశేఖర్, ఎంపీటీసీలు ఇర్రి రాజేశ్వర్ రెడ్డి, నందన బోయిన నర్సింలు, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో శనివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న పాఠశాల ప్రారంభమై 36 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో 36 కేజీల భారీ కేకు కట్ చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో నృత్యాలు చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అయిలేని అనిత , పాఠశాల కరస్పాండెంట్ గంగరవేణి రవి, డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ వినీష్ కుమార్ ,ఇంచార్జి జయా టీచర్ పాల్గొన్నారు.

యాసంగికి నీరు విడుదల చేయాలి



నవతెలంగాణ-తొగుట

యాసంగిలో ఆరుతడి పంటలు సాగు చేసుకునేందుకు నీరు విడుదల చేయాలని రైతులు కోరారు. శనివారం ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన రైతులు మల్లన్నసాగర్ ప్రాజెక్టు అధికారి, ఇరిగేషన్ ఈఈ సాయి బాబాను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యాసంగిలో ఆరుతడి పంటలు సాగు చేసుకునేందుకు నీటిని విడుదల చేయాలన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుంచి దుబ్బాక కెనాల్‌లోకి నీటిని విడుదల చేస్తే చుట్టు పక్కల ఉన్న రైతులకు మేలు చేకూరుతుందన్నారు. దీనిపై స్పందించిన అధికారి ఈఈ సాయి బాబా విషయం పై అధికారులకు తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వేల్పుల స్వామి,రైతులు తదితరులు ఉన్నారు.

బెస్ట్ రీజియన్ చైర్మన్ అవార్డు అందుకున్న శివకుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

విజయవాడలో జరిగిన ఇంటర్నేషనల్ విజయభేరి అవార్డ్స్‌లో నా సేవలను గుర్తించి వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి చేతుల మీదుగా బెస్ట్ రీజియన్ చైర్మన్ అవార్డు అందుకున్నట్లు సిద్దిపేటకు చెందిన పుల్లూరు శివకుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ కులమతాలకతీతంగా సేవలందిస్తున్నట్లు తెలిపారు. తనకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన సంచార బట్టల వర్తక సంఘం సభ్యులు



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపాలిటీకి చెందిన పద్మశాలి, నీలకంఠ సంచార బట్టల వర్తక సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని సన్మానించారు. దుబ్బాక ఎమ్మెల్యేగా భారీ మెజార్టీని పొందిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం పద్మశాలి, నీలకంఠ బట్టల వర్తక సంఘం అధ్యక్షులు సోమ విఠలేశ్వర్,కాల్వ రాములు తమ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డికి భారీ గజమాలతో సన్మానించారు. సంచార బట్టల వర్తక వ్యాపారుల కష్టసుఖాలు,సమస్యల్ని పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు.

ప్రజా పాలనను అందరూ సద్వినియోగం చేసుకోవాలి



నవ తెలంగాణ-గజ్వేల్

ప్రజా పాలన కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సూచన మేరకు కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల వద్దకే ప్రజాపాలన తీసుకురావడం ఇంద్రమ్మ రాజ్యం తేవడానికి ఇది నిదర్శనమన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున్ నాయకత్వంలో పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది ఆయన చెప్పారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందన్నారు.

ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన రాజనర్సు



నవతెలంగాణ-సిద్దిపేట

ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదేశాల మేరకు సిద్దిపేట పట్టణ కరీంనగర్ రోడ్డులో రోబో 2.0 నూతన ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించినట్లు సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, వ్యాపారపరంగా అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయన్నారు. అధునాతన సౌకర్యాలతో సిద్దిపేట ప్రజలకు హోటల్ రంగంలో వినూత్న మార్పులు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, తడూరి సాయి ఈశ్వర్ గౌడ్, గ్యాదరి రవి, బీఆర్ఎస్ నాయకులు వజీర్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
కాంగ్రెస్ సీనియర్ నాయకులు బబ్బూరి మల్లేశం గౌడ్

నవతెలంగాణ-మర్కుక్



ప్రజాపాలనను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మర్కుక్ మాజీ సర్పంచ్ బబ్బూరి మల్లేశం గౌడ్ అన్నారు. శనివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులతో కలిసి గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా పరిపాలన కార్యక్రమంలో అధికారులతో కలిసి భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకునే ప్రజలకు ఎలాంటి సందేహాలున్నా నివృత్తి చేయాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మంచి సుపరిపాలన అందించేందుకు మొదటిసారిగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాలను మండలంలోని అన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలన్నారు.

సంక్షేమ ఫలాలను అందరికీ అందించాలి
గజ్వేల్ తహసీల్దార్ శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

సంక్షేమ ఫలాలను అందరికి అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శనివారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మూడవరోజు మండలంలోని రిమ్మనగూడ గ్రామంలో సర్పంచ్ బాలమణి వెంకట్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకుపోయి అమలు పరిచేందుకు ప్రభుత్వం పజాపాలన కార్యక్రమం తీసుకొచ్చిందన్నారు. ప్రజలందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పథకాలను విజయవంతం చేయాలన్నారు. ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాల కోసమే ప్రభుత్వం దరఖాస్తులు అందజేస్తుందని, తమ కుటుంబానికి అనుగుణంగా ఉన్న పథకాలను ఎంపిక చేసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని పేదరిక నిర్మూలనకు కృషి చేస్తుందన్నారు.

కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా శివప్రసాద్ గౌడ్

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామానికి చెందిన గోనెపల్లి శివప్రసాద్ గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శివ ప్రసాద్‌కు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి నియామక పత్రాన్ని అందజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెటి శంకర్, నంగునూరు గ్రామ శాఖ అధ్యక్షులు అనరాజు నాగరాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చెలికాని యాదగిరి యాదవ్ తదితరులు శివప్రసాద్‌ను అభినందించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ తనకు బాధ్యతను అప్పగించడంతో పార్టీకి అండగా ఉంటూ కష్టపడి పని చేస్తానని, ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి సహకరిస్తానని తెలిపారు. అవకాశం కల్పించిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్‌కు, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, చెలికాని యాదగిరికి, ప్రతి కార్యకర్తకు, సహకరించిన సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాగుల రాగుల కనకయ్య, దాసరి కిషన్, కె. రమేష్,



ఎం.డీ. ఏజాస్, రాధాకిషన్, దావుద్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలు చేసుకోవాలి

నవతెలంగాణ-మర్కుక్

ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన నియమ నిబంధనలు పాటించి నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఎస్ఐ డి.శంకర్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ వినోదం విషాదంగా మారకుండా వేడుకలు చేసుకోవాలన్నారు. మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపే వారిపై, బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ, కేరింతలు కొడుతూ, బైకులను స్నేక్ డ్రైవింగ్ చేస్తూ తోటి వారికి ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అతి ఉత్సాహం చూపిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి 12 గంటల తర్వాత వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, నిర్వహించడం జరుగుతుందన్నారు. మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వవద్దని, ఒకరోజు ఆనందానికి భవిష్యత్తు అంధరాకం చేసుకోవద్దన్నారు.



కరువు భృతిని వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేట

పెండింగ్‌లో ఉన్న మూడు విడతల కరువు భృతిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్య నిర్వాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తేదీన పెన్షన్లు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. నగదు రహిత చికిత్స విధి విధానాలను రూపొందించి వెంటనే అమలు చేయాలన్నారు. అదేవిధంగా మండల యూనిట్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఎల్ల వేళల అందుబాటులో ఉండి సమస్యల సాధనకు కృషి చేస్తానన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి సంఘ నివేదిక చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని 11 మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.



దుబ్బాక ఖ్యాతిని పెంచేలా ఏరియా ఆసుపత్రి అభివృద్ధి

నవ తెలంగాణ- దుబ్బాక

దుబ్బాక ఖ్యాతిని మరింత పెంచేలా ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. శనివారం దుబ్బాక పురపాలిక పరిధిలోని 16 వార్డ్ లో గల ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కాశీనాథ్, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ సాయికిరణ్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే ప్రభాకర్ రెడి మాట్లాడారు. ఆసుపత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, వైద్య సేవలకు సంబంధించిన అధునాతన, ఇతర పరికరాల కొనుగోలు ఏర్పాటు, వైద్య సిబ్బంది కొరత, ఆస్పత్రి ప్రాంగణంలో మొరం, ప్రహరీ నిర్మించడం వంటి పలు అంశాలపై కమిటీ సభ్యులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కమిటీ సభ్యులందరి సహకారంతో ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి



గణేష్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి,కౌన్సిలర్ దేవుని లలితా చంద్రయ్య, వైద్య సిబ్బంది పలువులు పాల్గొన్నారు.

గ్రామాలు అభివృద్ధి చెందాలి



నవతెలంగాణ-దుబ్బాక

గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రంలోని ప్రతిపల్లె నందనవనంలా మారాయని, పలు అంశాల్లో దేశవ్యాప్తంగా తెలంగాణ పల్లెలు అవార్డులు గెలుచుకున్నాయని గుర్తు చేశారు. శనివారం దుబ్బాక మండల పరిధిలోని పోతారంలో రూ.20 లక్షలతో డీఎంఎఫ్టీ నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని, ఆరోగ్య ఉప కేంద్రాన్ని సర్పంచ్ గడీల జనార్ధన్ రెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ విజయ ప్రకాష్, ఏఈ రిజ్వాన్,మిషన్ భగీరథ ఏఈ రోహిత్,రామకోపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హిమబిందు,ఉప సర్పంచ్ సంధిరి ఇస్తారి,వార్డు సభ్యులు,పీఏసీఎస్ చైర్మన్ షేర్ల కైలాష్,పలువురు బీఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను నమ్మి మోసపోవద్దు



నవతెలంగాణ-కోహెడ

ప్రజలు మూఢనమ్మకాలను నమ్మి ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులను ఎదుర్కొని మోసపోవద్దని కోహెడ ఎస్సై తిరుపతి అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు కళాకారులు కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢనమ్మకాలతో కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉందని, ఎవరైన అలాంటివి ప్రోత్సహిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే మైనర్‌లకు వాహనాలను ఇవ్వవద్దని, వాహనాలకు సరైన పత్రాలను వెంట తీసుకెళ్ళాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాలను వాడితే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట ఆంజనేయులు, కానిస్టేబుల్‌లు భూక్య రమేష్‌నాయక్, వెంకటస్వామి, గ్రామస్థులు పిడిశెట్టి రాజు, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీ హామీలతో పేదలకు ఎంతో మేలు







నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోంది. శనివారం దుబ్బాక మండల పరిధిలోని పెద్దచీకోడ్, ఆరెపల్లి గ్రామాల్లో సర్పంచ్ తౌడ శ్రీనివాస్, శెట్టి సంతోషలక్ష్మీ కృష్ణంరాజులతో కలిసి ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ ప్రారంభించారు. మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్, ఐకేపీ ఏపీఎం దాకయ్య, పలువురు పాల్గొన్నారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట పదో వార్డు బీసీ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని వార్డు ఇన్చార్జ్ ఆఫీసర్ కరుణాకర్ తెలిపారు. తమ వార్డులో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం నుండి నేటి వరకు 126 దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. మెప్మా ఆర్ పీ టీ.సునీత అంగన్వాడి టీచర్ అనిత,ఆశా కార్యకర్త బిళ్ళ మమత పలువురున్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి సరోజ అన్నారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని బంగారం గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి సరోజ, సర్పంచ్ బత్తుల సునీత శ్రీనివాస్, ఎంపీడీవో రాఘవేంద్ర రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అందించడమే లక్ష్యమని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్ అన్నారు. చేర్యాల మండలంలోని అర్జునపట్ల, కమలాయపల్లి గ్రామాలలో ప్రజాపాలనపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని తెలిపారు. మిగిలిన ఐదు గ్యారంటీల కోసం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, ఓరుగంటి అంజయ్య, ఎంపీటీసీ చెట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్, స్పెషల్ అధికారి ఏ డి ఏ రాధిక, ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ ,ఏవో రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

నవ తెలంగాణ - రాయపోల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆభయ హస్తం గ్యారెంటిల అమలుకు గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం లింగారెడ్డి పల్లిలో గ్రామ సభ నిర్వహించారు. ప్రజల నుంచి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అభయ హస్తం ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు తీసుకోవడం మంచి పరిణామమన్నారు. రేషన్ కార్డు లేని వారు తెల్ల పేపర్ మీద జనరల్ కౌంటర్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గ్రామసభల సమాచారాన్ని అధికారులు టామ్ టామ్ ద్వారా ప్రచారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారంటీలను ప్రజలకు అందించేందుకు గ్రామ సభలు నిర్వహించి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఎంపీడీవో మున్నయ్య, ప్రత్యేక అధికారి బాబు నాయక్ అన్నారు. శనివారం రాయపోల్ మండలంలోని రాంసాగర్, లింగారెడ్డిపల్లి, గ్రామాలలో దరఖాస్తుల స్వీకరణ కోసం గ్రామ సభలు నిర్వహించారు. ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలకు అందే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం దుర్గాప్రసాద్, సర్పంచ్ కొండారి సంధ్యారాణి గణేష్, ఏపీవో రాములు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దాచారం, ముత్తన్నపేట, బేగంపేట, గూడెంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమాన్ని శనివారం ఎంపీడీవో దమ్మని రాము, తహసిల్దార్ శ్యామ్ హాజరై జెడ్పీటీసీ కనగండ్ల కవితతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీల వద్ద ప్రజల నుండి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు.దాచారం గ్రామంలోని ప్రజాపాలన ప్రభుత్వాధికారిక కార్యక్రమ వేదికపై అధికార పార్టీ నాయకుడికి ప్రాధాన్యత కల్పించడం సరైందికాదని బీఆర్ఎస్ నాయకులు అసహనం వ్యక్తం చేశారు.సర్పంచులు పెంటమీది శ్రీనివాస్, కనగండ్ల రాజేశం,చింతలపల్లి సంజీవరెడ్డి,దేవా రాజశ్రీ,ఉప సర్పంచులు, ఎంపీటీసీలు,ఎంపీఓ విష్ణు వర్ధన్,ఆర్ఐ సుహాసిని,ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగరాణి,ఏఈఓ మౌనిక, పంచాయతీ సెక్రెటరీ లావణ్య ,శ్రీనివాస్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

పట్టణంలోని 4 వార్డులో మూడో రోజు ప్రజాపాలన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ రజిత ప్రారంభించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలకు మూడోరోజు పట్టణ ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. ప్రజాపాలనలో సంక్షేమ కార్యక్రమాల దరఖాస్తు స్వీకరణ కేంద్రాలలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

అభయహస్తం గ్యారంటీ హామీలతో పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఎల్.బంజేరుపల్లి గ్రామంలో అభయహస్తం గ్యారంటీ హామీల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని సర్పంచ్ రాచకొండ మంజుల సత్య నారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అభయహస్తం గ్యారంటీ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కుల, మత, పార్టీల తారతమ్యం లేకుండా ప్రజలందరి అభ్యున్నతి, అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ప్రజలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, గ్రామ సర్పంచ్ మంజుల సత్యనారాయణ, ఆర్ఐ అశోక్ రాజు, హెల్త్ అసిస్టెంట్ నక్క రాములు, ఏఈఓ నవీన్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జీడిపల్లి స్వామి, నాయకులు నరేష్, నాగరాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

ప్రజలందరూ సమన్వయం పాటిస్తూ అధికారులకు సహకరిస్తూ ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోవాలని మర్కుక్ తాండ ఎంపీపీ పాండు గౌడ్, మర్కుక్ మండల ప్రత్యేక అధికారి కౌశల్య దేవి సూచించారు. మర్కుక్ మండల కేంద్రమైన మర్కుక్, ఎర్రవల్లి గ్రామాలలో సర్పంచులు భాస్కర్, భాగ్య బిక్షపతి అధ్యక్షతన శనివారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగంచేసుకోవాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం జనవరి 6 వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ధనలక్ష్మి కృష్ణ, చైతన్య శంకర్ రెడ్డి, ఉప సర్పంచులు భారతమ్మ, కనకయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, సాయిరెడ్డి జితేందర్ రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహశీల్దార్ చంద్రశేఖర రావు, ఎస్ఐ శంకర్, వ్యవసా యాధికారి నాగేందర్ రెడ్డి, ఏఈ సుధీర్, పాషా, ఆర్ఐ నర్సింలు, ఐకెపీ ఎంపీఎం కిరణ్, పంచాయతీ కార్యదర్శులు మౌన, సిద్దేశ్వర్, నీలిమా, సత్యనారాయణ, గ్రామ వార్డు సభ్యులు బాపు రెడ్డి, సుధాకర్ రెడ్డి, సిసిలు కవిత, రమేష్, ఏఈవోలు విష్ణు, రజనీకాంత్, అశ్విని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.













శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమిస్తాం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్



నవ తెలంగాణ - సిద్దిపేట

శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ 54 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజంతో కూడిన జెండాను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు పాలకులు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల వల్ల దేశం వెనుకబడిపోతోందన్నారు. చదువును పేదవాళ్ళు కొనలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలకు అధిక మొత్తంలో డాక్టర్ కొఠారి కమిషన్ జీడిపిలో 6 శాతం, కేంద్రంలో 10 శాతం, రాష్ట్రంలో 30 శాతం నిధులు ఖర్చు పెట్టాలని చెప్పినా... నేడు పాలక ప్రభుత్వాలు దాన్ని అమలు చేయడం లేదన్నారు. కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా విద్యా రంగం చట్టాలు చేస్తున్నారని, దీని ద్వారా విద్యార్థులలో గందరగోళ పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ్, మహేష్, రవి, అనిల్, మాజీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చొప్పరి రవికుమార్, మాజీ ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ శిరీష పాల్గొన్నారు.

గుడాటిపల్లి వద్దు.. బంగారులొద్ది ముద్దు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం నందారం స్టేజ్ దగ్గర ఏర్పాటైన గుడాటిపల్లి గ్రామాన్ని కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ గిరిజనులు ఆందోళన చేశారు. శనివారం గుడాటిపల్లి గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం గిరిజనులు మాట్లాడుతూ 'సతీష్ కుమార్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బంగారులొద్ది తండాను సేవాలాల్ మహారాజ్ గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రపోజల్ పంపారు. దీనికి అప్పటి ప్రభుత్వం గ్రామ పంచాయతీగా కూడా ఆమోదం తెలిపింది. ఆ ప్రపోజల్ వచ్చేలోపు ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో బంగారులొద్ది తండాను గ్రామపంచాయతీ చేయకుండా కొత్తగా ఏర్పడిన గుడాటిపల్లి గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని సర్పంచ్ బద్దం రాజిరెడ్డి ప్రపోజల్ పంపించారు' అని అన్నారు. ఆ ప్రపోజల్‌ను చింతల తండా, జాలుబాయి, బంగారులొద్ది, సోమాజి తండా వాసులంతా వ్యతిరేకిస్తూ రాజిరెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశామన్నారు. దీనిపై బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పునరాలోచించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, హరిలాల్, మహేష్ పాల్గొన్నారు.

శ్రీవాణి స్కూల్‌లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ - సిద్దిపేట

2023 పాత సంవత్సరానికి వీడుకోలు పలికి 2024కి ముందస్తుగా నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ పాఠశాలలోని విద్యార్థులు 2024 నూతన సంవత్సరం, శ్రీవాణి లోగో ఆకారంలో కూర్చొని ప్రదర్శించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సీహెచ్ సత్యం మాట్లాడుతూ గత సంవత్సరానికి వీడుకోలు పలుకుతూ, నూతన సంవత్సరం మంచి పనులను శ్రీకారం చుట్టాలని, విద్యార్థులు పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కావెంజర్ పోస్ట్‌కు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో స్కావెంజర్ పోస్ట్‌కు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎంఈఓ దేశి రెడ్డి తెలిపారు. ఆసక్తిగల మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన వారు కూడా అర్హులేనన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 25 నుంచి 45 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు , హుస్నాబాద్ మండలానికి చెందినవారై ఉండాలన్నారు. జనవరి 2 నుంచి 5వ తేదీ వరకు అభ్యర్థులు కేజీబీవీ పాఠశాలలో దరఖాస్తు చేసుకొని అభ్యర్థుల ధ్రువ పత్రాలను అందజేయాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 7416493220లో సంప్రదించాలన్నారు.

విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి



నవ తెలంగాణ-మద్దూరు

విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడం కోసం చదివే లక్ష్యంగా ముందుకు సాగాలని మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ కోరారు. దూళ్మిట్ట మండలంలోని కొండాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో యాంటీ హ్యూమన్, ట్రాఫికింగ్, ర్యాగింగ్ నిర్మూలన, మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, హుస్నాబాద్ షీ టీం బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ స్వప్న, ప్రశాంతి ,కానిస్టేబుల్ కృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కోహెడ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జీవనజ్యోతి, అటల్ పెన్షన్ యోజన లాంటి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వికసిత్ ప్రోగ్రాం నోడల్ అధికారి, ఎస్బీఐ బ్యాంక్ మెనేజర్ వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీ స్వరూప వెంకటేశం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజలు తెలుసుకోవాలన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య సిబ్బందితో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. మత్సపరిశ్రమ, ఐకెపి, ఆరోగ్యశ్రీ, టిబి, అగ్రికల్చర్, అధికారులు, పాల్గొని ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శి దేవేందర్, వార్డు మెంబర్ బండ జగన్‌యాదవ్, ఆరోగ్యశాఖ హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, విజయ, రాజు, ఆరోగ్యశ్రీ రజిత, టిబి సూపర్‌వైజర్ శివకుమార్, బ్యాంక్ సిబ్బంది రాంచంద్రం, గ్యాస్ ఏజన్సీ సిబ్బంది మౌనిక, రమేష్, మత్స్యశాఖ సురేష్, ఏఎన్ఎం గోవిందు మంజుల, ఆశ వర్కర్‌లు కొంకటి అశ్విని, పొన్నాల పుష్ప, మొగురం పద్మ, వెల్దండి కవిత, వివోఏ ఖమ్మం హేమలత, కారోబర్ తలారి అనిల్, రంజినికాంత్, బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం, గ్రామస్తులు గుగ్గిళ్ల శ్రీనివాస్, రామంచ రాంచంద్రరెడ్డి, పెర్యాల సాగర్ రావు, చేపూరి తిరుపతి, ముంజ సాగర్ గౌడ్, ముంజ హరికిషన్, పెర్యాల రవీందర్ రావు, శంకర్, రాజమౌళి, తాజుమోద్దీన్, రాజేష్, చంద్రమౌళి, రాంచంద్రం, కిట్టు, అఖిల్, సాయిచందర్, శంకర్, గోపాల్, టి. రవీందర్, కె.వెంకటేష్, పాల్గొన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నా..

- దుబ్బాక సమగ్రాభివృద్దే ధ్యేయం
- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

తనను ఆశీర్వదించి అఖండ మెజార్టీని అందించిన దుబ్బాక ప్రజలకు తానెప్పుడూ రుణపడి ఉంటానని, ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నానని, దుబ్బాక సమగ్రాభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కౌన్సిల్ మీటింగ్‌కు ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రికి తగ్గట్లుగా సిబ్బందిని నియమించేలా కృషి చేస్తానన్నారు.ప్రస్తుతం అందులో 30 పడకలకు సరిపడే సిబ్బంది మాత్రమే ఉన్నారని దీన్ని 100 పడకలకు సరిపడా సిబ్బందిని నియమించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు.మున్సిపల్ పరిధిలో 270 బోర్లు నడుస్తున్నాయని వీటికే రూ.6లక్షల కరెంటు బిల్లు కడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దుబారా ఖర్చులు తగ్గించి మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. దుబ్బాక చుట్టూరా ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు దాదాపు 60 శాతం పూర్తయ్యాయని అసైన్డ్, పట్టా భూముల యజమానులతో మాట్లాడి మిగతాది పూర్తి చేస్తామన్నారు. అలాగే హబ్సిపూర్ నుండి దుబ్బాక వరకు నాలుగు లైన్ల రహదారి విస్తరణ కోసం,రామసముద్రం చెరువు కట్ట కింద మత్తడి శిథిలావస్థకు చేరినందున దాన్ని తొలగించి బాక్స్ కల్వర్టును నిర్మించేందుకు రూ.2 కోట్ల 50 లక్షలు మంజూరైనట్లు వెల్లడించారు.పాత ప్రభుత్వాసుపత్రిని కూల్చి వేసిన స్థలన్ని కోర్టుకు కేటాయించినట్లు, త్వరలోనే వెజ్ నాన్ వెజ్ మార్కెట్, రూ.3 కోట్ల 80 లక్షల వ్యయంతో ఆడిటోరియం నిర్మాణం,క్రీడా మైదానాలు,స్మశాన వాటిక ప్రారంభోత్సవం వంటి పలు అభివృద్ధి పనులను నెల రోజుల్లోగా శంకుస్థాపన చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.రూ.10 కోట్ల పనులకు టెండర్ల ప్రక్రియను ప్రారంభించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. అలాగే పట్టణంలోని అంబేద్కర్ విగ్రహ చౌరస్తా నుండి చెల్లాపూర్ రోడ్డు వరకు 60 ఫీట్ల రహదారి విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయించాలని అధికారుల ఆదేశించినట్లు చెప్పారు.పట్టణంలోని మేకల అంగడిని వేరే చోటుకు తరలిస్తామన్నారు.వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ ఏఈ యాదగిరి, పలువురు పాల్గొన్నారు.

కుకునూరుపల్లిలో శ్రీరామ మందిర ప్రతిష్ఠ అక్షింతల ఊరేగింపు



నవతెలంగాణ-కొండపాక

అయోధ్య రామ మందిర ప్రతిష్ఠ అక్షింతలను కుకునూరుపల్లిలో శనివారం భక్తిశ్రద్ధలతో ఊరేగించి స్థానిక రామాలయం వద్దకు తీసుకువచ్చారు. కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని ఆంజనేయస్వామి దేవాలయం నుంచి గ్రామ వీధుల గుండా గ్రామంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయం వరకు కోలాటాలు, భజనలతో స్వామివారి పల్లకితో భక్తులు స్వామి వారి అక్షింతల కలిశాలను దేవాలయానికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్, ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల పాండురంగం, ఆర్యవైశ్య మహిళా సభ్యులు, యువకులు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజీయే రాజమార్గం

- మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సౌమ్య
- - జాతీయ లోక్అదాలత్‌లో 2380 కేసులు పరిష్కారం



నవ తెలంగాణ -గజ్వేల్

రాజీయే రాజమార్గమని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సౌమ్య అన్నారు. శనివారం గజ్వేల్ కోర్టులో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 2380 కేసులను పరిష్కరించామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంకతో కలిసి మాట్లాడుతూ లోక్అదాలత్ ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. లోక్అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యుటర్ శంకర్ అస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యుటర్ విజయ సుధ బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరికృష్ణ, న్యాయవాదులు అశోక్ రెడ్డి, రమణ, శ్రీనివాస్, బలముకుందరెడ్డి , జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నరసింహాచారి, యామిని కోర్టు సిబ్బంది పోలీసు సిబ్బందివివిద బ్యాంక్ సిబంది తదీతరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-తొగుట

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించామని గ్రామస్తులు తెలిపారు. శనివారం మండలంలోని తుక్కాపూర్ గ్రామానికి శరవయ్య దశదిన కార్యక్రమం నిమిత్తం ఆయన కుటుంబ సభ్యులకు రూ.18 వేల ఆర్థిక సహాయం అందించారు. కొద్దీ రోజుల క్రితం ఆయన మృతి చెందగా అంతక్రియలకు కోసం రూ.20 వేల సాయం చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు చిక్కుడు గోపాల్,బోయిని బాల్ రాజు,చెరుకు బాల్ రెడ్డి, మష్టి దుర్గయ్య లింగాల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

5వ వార్డులో ప్రజా పాలన



నవతెలంగాణ-సిద్దిపేట

ఐదో వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వార్డు కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జనవరి 6లోగా ప్రతి ఒక్కరూ తమ అవసరాలకు అనుగుణంగా దరఖాస్తు ఫారాలు నింపి సంబంధిత వార్డు కార్యాలయంలో అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి అజ్మత్ ఆలీ, అంగన్వాడీ టీచర్‌లు చంద్రకళ, జ్యోతి, ఆర్పీ రాధ , అశా వర్కర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి మండలం రాయవరం గ్రామానికి చెందిన డబ్బేట బాలమల్లు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపిటిసిల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ ఆయన కుటుంబాన్ని శనివారం పరమర్శించి రూ.5000 ఆర్థిక సహాయం అందజేసి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపాడు. మాజీ ఎంపీటీసీ చిర్ల నర్సింలు, గంపల రాజు, గుర్రం పరుశురాం, డబ్బెట నవీన్, రాజు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో ప్రజా పాలనకు మంచి స్పందన

- కాంగ్రెస్ నాయకులు మామిడి కృష్ణ

నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రజా పాలనకు మంచి స్పందన ఉందని కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మామిడి కృష్ణ అన్నారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో మున్సిపల్‌లో అన్ని ప్రజా వేదికల వద్ద ప్రజలకు అందుబాటులో ఉండి దరఖాస్తులు అందిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగపడేలా ఉన్నాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని ఆయన చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రజాపాలనకు





లిటిల్ బర్డ్స్ స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్



నవతెలంగాణ-తొగుట

లిటిల్ బర్డ్స్ స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ పాత్కుల లీల దేవి వెంకటేశం అన్నారు. శనివారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో లిటిల్ బర్డ్స్ స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ చున్నారులు ఎగ్జిబిషన్‌లో పాల్గొనడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో దుబ్బాక టిఆర్ఎస్ఎం అధ్యక్షుడు శంకర్, జిల్లా టిఆర్ఎ స్ఎం కోశాధికారి కె.రాజు,



లోక్ అదాలత్ సాక్షిగా ఒక్కటైన జంట



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ న్యాయ సేవ అధికారి సంస్థ రాష్ట్ర న్యాయ సేవధికార సంస్థ హైదరాబాద్ వారి ఉత్వర్వు ప్రకారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కె. ప్రభాకర్‌రావు అధ్యక్షతన శనివారం సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో 7 బెంచులు ఏర్పాటు చేసి మిగతా నాలుగు బెంచులు జహీరాబాద్, నారాయణఖేడ్, జోగుపేట్, కోట్లలో ఏర్పాటు చేసి సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఎంతో కాలంగా పరస్పర విభేదాల వల్ల వైవాహిక జీవితానికి దూరంగా ఉంటూ విడాకుల వరకు వచ్చిన ఐలాపురం గ్రామం అమీన్పూర్ మండలానికి చెందిన తలారి పద్మ ఆంజనేయులు కోర్టులో కేసు ఉండడంతో కోర్టు మధ్యవర్తిత్వంతో ఆ జంట ఒక్కటయ్యారు. కోర్టు అవరణలో అందరి సాక్షిగా మళ్లీ దండలు మార్చుకొని ఒక్కటయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ రాజీమార్గాన కేసులను పరిష్కరించడం వల్ల సమయం ఆదవుతుందన్నారు. కక్షదారులకు పరిహారం కూడా అనుకున్న సమయంలో అందుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా సింగూర్ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ నష్టపరిహారాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ లోక అదాలత్ సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 11 బెంచీలు ఏర్పాటు చేసి కేసులు పరిష్కరించడం జరిగిందని అన్నారు. క్రిమినల్ కాంపౌండ్ కేసులు 13100, మోటార్ వాహన ప్రమాద నష్టపరిహార కేసులు 35, నష్టపరిహారం 34400000 రూపాయలు అందించడం జరిగిందన్నారు. సివిల్ తగాదాలు 12, బ్యాంక్ రికవరీ కేసులు 68 రికవరీ మొత్తం 46 లక్షలు, ఫ్రీ లిటిగేషన్ కేసులు నాలుగు విద్యుత్ చౌర్యం కేసులు 1, ఫ్రీ లిటిగేషన్ ఏపీ టి ఎస్ కేసులు 759, భూ సేకరణ కేసులు 7, నష్టపరిహారం 7,21,35,649 రూపాయలు చెల్లించడం జరిగిందని అన్నారు. మొత్తం కేసులు 13986 కేసులు పరిష్కారం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జ్ జి. సుదర్శన్, మూడో అదనపు జిల్లా జడ్జి సునీత రవీంద్ర రెడ్డి, సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. రాధాకృష్ణ చౌహన్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి జై హనుమంతరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ లక్ష్మణ్ చారి, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట శాలిని, అనిత తేజశ్రీ, బార్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి సీనియర్ న్యాయవాదులు డిఆర్ఓ నాగేష్, పోలీస్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రజల వద్దకు పాలన కాంగ్రెస్ సాధ్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు అన్నారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని వంగరామయ్యపల్లిలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ పార్టీ నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజల వద్దకే పాలన అనే విధంగా పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మాట తప్పని పార్టీ, మడమ తిప్పని పార్టీ అని అన్నారు. ప్రజలు నమ్మకంతో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించుకున్నారన్నా

సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవ తెలంగాణ-హత్నూర

మండల కేంద్రమైన హత్నూర సర్పంచ్ వీరస్వామిగౌడ్ అనారోగ్యానికి గురై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శనివారం సాయంత్రం సర్పంచ్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర, గౌడ్, జెడ్పిటిసి ఆంజనేయులు, పార్టీ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు సుధాకర్, రామ్ రెడ్డి, వార్డు సభ్యులు ఆసిఫ్, నాయకులు బుచ్చిరెడ్డి, యాదయ్య, పోశెట్టి, రాజు, లింగం పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ



నవ తెలంగాణ నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శనివారం గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యకమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు హాజరై బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి, నవీన్ గుప్తా, శివంపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ,కొడకంచి శ్రీనివాస్ గౌడ్, నాయకులు లక్ష్మీ కాంతారావు ,వెంకటేష్, నరేష్, అశోక్, వెంకటేష్,, తిరుపతి రాథోడ్, కొడకంచి గణేష్,, కాముని గణేష్, శ్రీకాంత్,

మద్యం స్వాధీనం



నవతెలంగాణ-మునిపల్లి

గోవా నుంచి తెలంగాణకు తరలిస్తున్న 46.75 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ శాఖ వలయాధికారి మధుబాబు, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ సూపరింటిండెంట్ గాయత్రి ఆదేశాల మేరకు మునిపల్లి మండలం లోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేయగా అక్రమ మద్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. ఎవరైనా అక్రమంగా మద్యం డ్రగ్స్ గంజాయి తదితర నిషేధిత పదార్థాలను రవాణా చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది శీను పండరీ ప్రభాకర్ మాణిక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-రాయపోల్

నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలతో విద్యార్థులు ముందుకు సాగాలని వారి లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రణాళికలు వేసుకోవాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి విద్యాసాగర్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరానికి ముగింపు పలుకుతూ ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు పాఠశాల విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 31తో 2023 సంవత్సరం ముగిస్తుందని జనవరి ఒకటితో 2024 సంవత్సరం ప్రారంభమ వుతుంది కాబట్టి విద్యార్థులు అదరూ



జీవితంలో ఏం సాధించాలో విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని అది సాధించే విధంగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, వరప్రసాద్, శ్రీనివాస్, సీఆర్ పి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పొగ మంచుతో ప్రమాదాలు

నవతెలంగాణ -సదాశివపేట

రోడ్డు మీద జరిగే ప్రమాదాలు సాధారణమే... కానీ ఈ మధ్య శీతాకాలంలో పొగ మంచు వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఇలాంటి ప్రమాద ఘటన శనివారం సదాశివపేటలో చోటుచేసుకుంది. పొగమంచు కప్పేయడంతో సదాశివపేట సమీపంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై రెండు ట్రావెల్ బస్సులు తెల్లవారుజామున ఢీకొన్నాయి. సదాశిపేట శివారు మద్దికుంట చౌరస్తాలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. కర్ణాటక నుండి హైదరాబాద్ వస్తున్న ట్రావెల్ బస్సు పొగ మంచు కప్పేయడంతో డివైడర్ను ఢీ కొట్టి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ బస్సులోనే ఇరుక్కుపోగా స్థానికులు బయటకు తీసి ప్రాణాలు కాపాడారు. ప్రమాదం జంక్షన్ లో జరగడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.



874 కేసుల పరిష్కారం



నవతెలంగాణ జోగిపేట

జోగిపేట మున్సిఫ్ కోర్టు పరిధిలో 874 కేసులు పరిష్కారమైనట్లు జోగిపేట మున్సిఫ్ కోర్టు జడ్జి ధనలక్ష్మి తెలిపారు. శనివారం కోర్టు ఆవరణలో నేషనల్ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో రాజీ పడిన కేసులను పరిష్కరించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్వాతి గౌడ్, సీనియర్ న్యాయవాదులు పి జె విట్టల్ రెడ్డి, ఎస్ నారాయణ రెడ్డి, అల్లే శ్రీకాంత్, ప్రభులు, షంషీర్ బేగ్ పాల్గొన్నారు.

నాన్న ఆశయాలను కొనసాగించడం అభినందనీయం

- **మాజీ సర్పంచ్ వర్ధంతిలో ఎమ్మెల్యే కవ్వంపల్లి**
- **రక్తదాన శిబిరంలో ఉత్సహంగ పాల్గొన్న యువత**

నవతెలంగాణ-బెజ్జంకి

ఎన్ని జన్మలెత్తిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేదని..గత 29 ఎండ్లుగా మాజీ సర్పంచ్ శానగొండ భాస్కర చారి వర్ధంతి దినోత్సవాన్ని వారి కుమారులు గత 29 ఎండ్లుగా శానగొండ శ్రవణ్,శరత్ వారి నిర్వహిస్తూ అయన ఆశయాన్ని కొనసాగించడం ఆనందనీయమని మానకొండూర్ నియోజకవర్గ



ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.శనివారం మండల పరిధిలోని చీలాపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయ అవరణం వద్ద మాజీ సర్పంచ్ భాస్కర చారి వర్ధంతి దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సత్య నారాయణ హజరై అయన చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.మాజీ సర్పంచ్ భాస్కర చారి గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని అయన విగ్రహన్ని ఏర్పాటుచేయాలని సూచించారు.అనంతరం ఏర్పాటుచేసిన రక్తదాన శిభిరాన్ని ప్రారంభించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలా ధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,నాయకులు మంకాల ప్రవీన్,పులి కృష్ణ,జనాగం శంకర్,రొడ్డ మల్లేశం,మాజీ మండలాధ్యక్షుడు,మాజీ సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్, మైల ప్రభాకర్ మానాల రవి, జెల్ల ప్రభాకర్,బోనగం రాజేశం, రంగోని రాజు,వడ్లకొండ శ్యామ్,అయా గ్రామాల నాయకులు,గ్రామస్తులు హజరయ్యారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల బ్రోచర్ను ప్రారంభించిన మాజీ మంత్రి

నవ తెలంగాణ -గజ్వేల్

తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ పట్టణంలో 49వ జూనియర్ రాష్ట్రస్థాయి బాల బాలికల కబడ్డీ పోటీల కరపత్రాన్ని మాజీమంత్రి హరీష్‌రావు శనివారం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 11 నుండి 14 వరకు 33 జిల్లాల టీముల నుండి 1000 మంది క్రీడాకారులు, 100 మంది స్టేట్ నేషనల్ కబడ్డీ అఫీషియల్స్ పాల్గొంటారని అన్నారు.. ఈ నాలుగు రోజులలో 68 జట్లు, 144 మ్యాచ్ లు సింథటిక్ మ్యాట్ పైన దగదగమెరిసే ఫ్లడ్ లైటింగ్స్ ల మద్యలో,



డే అండ్ నైట్ అంగరంగ వైభవంగా సంక్రాంతి పండుగ సెలవులు రోజుల్లో ఈ పోటీలు జరుగుతాయని ఆయన చెప్పారు. సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి,అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ కుమార్ గుప్తా,ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉమెన్స్ కమిషన్ చైర్మన్ దండుగుల రాజ్యలక్ష్మి, వైస్ చైర్మన్ జుబేర్ పాష, ఉపాధ్యక్షులు సంపంగి రాజు, కోశాధికారి కుంట సత్యం, సంయుక్త కార్యదర్శులు చెల్లి మహేష్, చొప్పరి శ్రీకాంత్, లింగని రాజు తదితరులు పాల్గొన్నారు.